E-KABURU
E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 10-06-2025 (వారం) మంగళవారం
హైదరాబాద్ పేజీలు–6
e-kaburu.com




రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం సేకరణ
» 2లో

## ఆర్‌బీఐ బాటలోనే బ్యాంక్‌లు

హెచ్‌డీఎఫ్‌సీ, బీవోబీ, పీఎన్‌బీలు తగ్గింపు
» 4లో

## దుబాయ్‌లో సమంత చిల్.. ఆ ఫోటోలో ఉన్నది అతనేనా?
» 5లో



## ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్
» 5లో




## ఇంగ్లండ్‌తో సిరీస్.. భారత్ తుది జట్టుపై పాఠకుల ఓటు ఎవరి కంటే?
» 6లో



# (పీసీసీ) కార్యవర్గంలో కీలక పదవులు

## మొత్తం 27 మంది ఉపాధ్యక్షులు






**రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) కార్యవర్గంలో కీలక పదవులను ప్రకటించారు. మొత్తం 27 మంది రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులను, 69 మంది ప్రధాన కార్యదర్శులను పార్టీ అధిష్ఠానం వెల్లడించింది.**

ఈ కబురు, ఢిల్లీ, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) కార్యవర్గంలో కీలక పదవులను ప్రకటించారు. మొత్తం 27 మంది రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులను, 69 మంది ప్రధాన కార్యదర్శులను పార్టీ అధిష్ఠానం వెల్లడించింది. పీసీసీలో అత్యంత కీలకమైన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఇంకా ప్రకటించలేదు. పదవుల భర్తీలో విధేయత, సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్నవారి వివరాలను జిల్లాలవారీగా సేకరించి ఈ పదవులకు ఎంపికచేశారు. మంత్రివర్గ విస్తరణలో మాదిరి పీసీసీలోనూ బడుగువర్గాల వారికి ప్రాధాన్యమిచ్చారు. మొత్తం 27 మంది ఉపాధ్యక్షుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లిం మైనార్టీలకు 3 కలిపి 67% పదవులు దక్కాయి. ఇక ప్రధాన కార్యదర్శులు 69 మందిలో 68% పదవులు బడుగులకే దక్కాయి. వీరిలో బీసీలకు 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులిచ్చారు. కాంగ్రెస్‌లో ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న సీనియర్ నేతలకే ఎక్కువ పదవులు ఇచ్చినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి గతంలో ఎన్‌ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లలో పనిచేసిన వారికి చోటు దక్కడం గమనార్హం. ఉపాధ్యక్ష పదవుల్లో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజ్ సారయ్యలతోపాటు సీనియర్ నేతలైన కుమార్‌రావు, కొండ్రు పుష్పలీలతోపాటు పార్టీలోకి కొత్తగా వచ్చిన బొంతు రాంమోహన్ వంటి వారికి చోటుదక్కింది. ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాగమయితోపాటు సీనియర్ నేత షబ్బీర్‌అలీ, కత్తి వెంకటస్వామి, శశికళా యాదవరెడ్డి తదితరులున్నారు. మొత్తమ్మీద ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలకు ఈ పదవులు కట్టబెట్టారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారేనని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు తెలిపారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో కొత్త తరానికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చినట్లు ఆయన వివరించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసేవారికే రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడానికి కృషిచేశామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల భర్తీలోనూ సామాజిక న్యాయానికే పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టంచేశారు.

తరువాయి 2లో

# గంధమల్ల, మూసీలకు కాళేశ్వరం జలాలే ఆధారం

**గంధమల్ల జలాశయం, మూసీ ప్రక్షాళనకు కాళేశ్వరం జలాలే ఆధారమని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ నుంచే ఇక్కడికి నీటిని తరలించాల్సి ఉంటుందని చెప్పారు.**



ఈ కబురు,హైదరాబాద్: గంధమల్ల జలాశయం, మూసీ ప్రక్షాళనకు కాళేశ్వరం జలాలే ఆధారమని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ నుంచే ఇక్కడికి నీటిని తరలించాల్సి ఉంటుందని చెప్పారు. 'కాళేశ్వరం' కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం బీఆర్కే భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. "కాళేశ్వరం గురించి కొంతమంది కూలేశ్వరమంటూ మాట్లాడుతున్నారు. కాళేశ్వరంలో వంద భాగాలున్నాయి. మూడు బ్యారేజీలు, 16 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ. టన్నెల్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 1,531 కి.మీ. గ్రావిటీ కాలువలున్నాయి. ఇటీవలే గంధమల్ల రిజర్వాయర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఇక్కడికి నీళ్లు మల్లన్నసాగర్ నుంచే వస్తాయి. ఇది కాళేశ్వరంలో అంతర్భాగమే. మూసీ సుందరీకరణలో భాగంగా హైదరాబాద్‌కు నీళ్లు తెస్తామంటున్నారు. 30 టీఎంసీలను హైదరాబాద్‌కు తరలిస్తామని అంటున్నారు. ఈ జలాలకు ప్రభుత్వం కాళేశ్వరంపై ఆధారపడాల్సిందే. మరి కాళేశ్వరం కూలిందని ఎలా అంటారు. ప్రభుత్వ డొల్లతనం బయటపడింది. ఎప్పటికైనా కాళేశ్వరమే తెలంగాణకు జీవధార. మహారాష్ట్ర, ఢిల్లీ, ఉమ్మడి ఏపీల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించడంలో, పనులు చేపట్టడంలో అప్పటి ఉమ్మడి ఏపీలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

తరువాయి 2లో

## తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకనే మేడిగడ్డకు..

తరువాయి 2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు... ప్రభాకర్‌రావుపై 8గంటల పాటు సిట్ ప్రశ్నల వర్షం!

తరువాయి 2లో




# ఇక్కడ భయపడే వారెవరూ లేరు.. సర్కార్‌కు కేటీఆర్ హెచ్చరిక



ఈ కబురు: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌ను బద్నాం చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రెండు పార్టీలు చేస్తున్న విమర్శలపై కేటీఆర్ ఒక ప్రకటనలో తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒక్కటే ఏజెండాతో కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం మాత్రమే కాదని, అప్పటి తెలంగాణ మంత్రివర్గం సమష్టిగా తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కూడా గతంలో మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్‌తోపాటు హరీశ్‌రావు స్పష్టం చేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని తెలిపారు. తమ పార్టీ నేత హరీశ్‌రావు చేసిన ప్రజెంటేషన్‌ను చూస్తే ప్రతి ఒక్కరికీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యత, ప్రయోజనం సులభంగా అర్థమయ్యేదని తెలిపారు. 45 లక్షల ఎకరాలకు నీరందించేలా కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్‌ను ఇతర దేశాల్లో ఏ నాయకుడు నాలుగేళ్లలో పూర్తి చేసి ఉంటే, ఆ దేశ చరిత్రలో వారి పేరు అజరామరంగా, శాశ్వతంగా నిలిచిపోయేదని పేర్కొన్నారు. కానీ మనదేశంలో మాత్రం రాజకీయ కుయుక్తులు, కుట్రలకు ఇంతటి ఘనమైన కాళేశ్వరం ప్రాజెక్టు పావుగా మారిందని ఆరోపించారు. తాము ఇప్పటికే ఈ అంశంలో చెప్పాల్సినదంతా స్పష్టంగా చెప్పామని.. కమిషన్ ముందు హరీశ్‌రావు పూర్తి అంశాలు వివరించారని తెలిపారు. కేసీఆర్‌ను కమిషన్ కొత్తగా అడిగేందుకు ఏమీ ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తున్నదని.. పాలన అందించడంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని.. పదవుల్లోకి రాగానే ప్రజలను మోసం చేశారని తెలిపారు. రాష్ట్రాన్ని విధ్వంసకర ఆలోచనలతో నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ తమ పార్టీలో లేరని హెచ్చరించారు.

# 'మహాలక్ష్మి'తో నిలదొక్కుకున్న ఆర్టీసీ

**ప్రజాప్రభుత్వం వచ్చాక తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ ఆర్థికభారం నుంచి బయటపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఈ కబురు, సూర్యాపేట: ప్రజాప్రభుత్వం వచ్చాక తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ ఆర్థికభారం నుంచి బయటపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి, మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి సూర్యాపేట బస్ డిపోలో సోమవారం 45 ఎలక్ట్రిక్ బస్సులను భట్టి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. "రాష్ట్రంలో మహిళలందరూ ఉచిత ప్రయాణం చేసేలా మహాలక్ష్మి పథకం తీసుకొచ్చాం. దీని ద్వారా ఆర్టీసీ ఏమవుతుందోనని చాలామంది ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇంతవరకు 182 కోట్ల జీరో టికెట్లను వినియోగించుకున్నారు. ఆ టికెట్లను వాడుకున్న మహిళల తరఫున రాష్ట్ర ప్రభుత్వం రూ.6,088 కోట్లు ఆర్టీసీకి జమచేసింది. దీంతో ఈరోజు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గడువుతీరిన డీజిల్ బస్సుల్ని పక్కనపెట్టి పెద్దఎత్తున ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళుతున్నాం. హైదరాబాద్ నగరాన్ని ఆహ్లాదకర ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఓఆర్ఆర్ లోపల 2,800 ఎలక్ట్రిక్ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చాం. 2027 నాటికి ఈబస్సుల సంఖ్య మరింత పెంచుతాం" అని భట్టి పేర్కొన్నారు.

తరువాయి 3లో

# వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?: రాహుల్ విమర్శలు



*ఈ కబురు,ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీసారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.*

తరువాయి 2లో

# రగులుతున్న లాస్ ఏంజెలెస్

**అక్రమ వలసదారుల అరెస్టుతో అగ్గి రాజుకున్న అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరంలో నిరసనల పర్వం కొనసాగుతోంది. మూడో రోజైన ఆదివారం వేలమంది జనం వీధుల్లోకి వచ్చారు.**
»3లో






» 3లో

# 11 ఏళ్ల మోదీ పాలన..

## ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా

# అమెరికాలో 12 దేశాల ప్రజలకు నో ఎంట్రీ

ఈ కబురు : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా 12 దేశాల పౌరులకు అమెరికాలో ఎంట్రీకి నిషేధం విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయా దేశాల వారు అమెరికాకు వెళ్లాలంటే కఠినమైన ఆంక్షలు ఎదుర్కోవాల్సిందే. ఆఫ్రికా, మధ్య ప్రాశ్చ్య ప్రాంతాలకు చెందిన కొన్ని దేశాలకు ఈ కఠిన నిబంధనలు వర్తిస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అఫ్గానిస్తాన్, మయన్మార్, కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాలతో పాటు వెనిజులా, తుర్కమెనిస్తాన్, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్, తదితర దేశాలకు కొత్తగా విధించబోయే షరతులు, పరిమితులు వర్తిస్తాయని పేర్కొన్నారు. వీసా ఉన్నవారికి అనుమతి , కొత్త దరఖాస్తులపై కఠిన నియమాలు విధించారు. ఇప్పటికే వీసా ఉన్నవారు అమెరికాలో ప్రవేశించవచ్చు. కానీ పై దేశాల పౌరులు కొత్త వీసా కోసం దరఖాస్తు చేస్తే, వారి దరఖాస్తులను తీవ్రమైన భద్రతా ప్రమాణాలతో సమీక్షించనున్నారు.

**అమెరికా భద్రతే ఫస్ట్**

నిషేధిత జాబితాలో ఉన్న దేశాలు సరైన స్క్రీనింగ్ వ్యవస్థలను పాటించడం లేదు. వీసా గడువు ముగిసిపోయినా చాలా మంది అమెరికాలోనే ఉండిపోయారు. ఇది దేశ భద్రతకు పెనుముప్పుగా భావిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల కొలరాడో లో జరిగిన దాడిని ప్రస్తావిస్తూ నిందితుడు ఈజిప్టు పౌరుడని వీసా గడువు ముగిసినప్పటికీ దేశంలోనే ఉన్నాడని వెల్లడించారు. ఈజిప్ట్ ఈ జాబితాలో లేకపోయినా, అన్ని దేశాలు తమ భద్రతా ప్రమాణాలను పటిష్టంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో భద్రతా ప్రమాణాలు మెరుగుపరిచిన దేశాలను ఈ నిషేధ జాబితా నుంచి తొలగించే అవకాశముందని ట్రంప్ ప్రభుత్వం పేర్కొంది. తమ అంతిమ లక్ష్యం అమెరికా పౌరుల రక్షణే అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# రగులుతున్న లాస్ ఏంజెలెస్.. రణరంగంలా వీధులు..!

»3లో



మొదటి పేజీ తరువాయి

# (పీసీసీ) కార్యవర్గంలో కీలక పదవులు

## మొత్తం 27 మంది ఉపాధ్యక్షులు



69 మంది ప్రధాన కార్యదర్శులను పార్టీ అధిష్ఠానం వెల్లడించింది. పీసీసీలో అత్యంత కీలకమైన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఇంకా ప్రకటించలేదు. పదవుల భర్తీలో విధేయత, సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్నవారి వివరాలను జిల్లాలవారీగా సేకరించి ఈ పదవులకు ఎంపికచేశారు. మంత్రివర్గ విస్తరణలో మాదిరి పీసీసీలోనూ బడుగువర్గాల వారికి ప్రాధాన్యమిచ్చారు. మొత్తం 27 మంది ఉపాధ్యక్షుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లిం మైనార్టీలకు 3 కలిపి 67% పదవులు దక్కాయి. ఇక ప్రధాన కార్యదర్శులు 69 మందిలో 68% పదవులు బడుగులకే దక్కాయి. వీరిలో బీసీలకు 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులిచ్చారు. కాంగ్రెస్‌లో ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న సీనియర్ నేతలకే ఎక్కువ పదవులు ఇచ్చినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలసి గతంలో ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లలో పనిచేసిన వారికి చోటుదక్కడం గమనార్హం. ఉపాధ్యక్ష పదవుల్లో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజ్ సారయ్యలతోపాటు సీనియర్ నేతలైన కుమార్‌రావు, కొండ్రు పుష్పలీలతోపాటు పార్టీలోకి కొత్తగా వచ్చిన బొంతు రాంమోహన్ వంటి వారికి చోటుదక్కింది. ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్నికారెడ్డి, మట్టా రాగమయితో పాటు సీనియర్ నేత షబ్బీర్‌అలీ, కత్తి వెంకటస్వామి, శశికళా యాదవరెడ్డి తదితరులున్నారు. మొత్తమ్మీద ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలకు ఈ పదవులు కట్టబెట్టారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారేనని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు తెలిపారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో కొత్త తరానికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చినట్లు ఆయన వివరించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసేవారికే రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడానికి కృషిచేశామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల భర్తీలోనూ సామాజిక న్యాయానికే పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టంచేశారు.

ప్రధాన కార్యదర్శులు...

ఎమ్మెల్యేలు... వెడ్మ బొజ్జు, సీహెచ్ పర్నికారెడ్డి, మట్టా రాగమయి, నేతలు... షబ్బీర్‌అలీ, సీహెచ్ రాంభూపాల్, ఎ.సంజీవ్ ముదిరాజ్, బొజ్జా సంధ్యారెడ్డి, మల్లాడి రామిరెడ్డి, అబ్బేషి సదాలక్ష్మి, ఎం.బేబీ స్వర్ణకుమారి, ధారాసింగ్ తాండూరు, జి.శశికళా యాదవరెడ్డి, కత్తి వెంకటస్వామి, మహమ్మద్ అబ్దుల్ ఫహీం, సంతోష్‌కుమార్ రుద్ర, దుర్గం భాస్కర్, మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, వి.జగదీశ్వర్‌గౌడ్, నరేష్‌జాదవ్, అల్లంభాస్కర్, గిరిజా శెట్కార్, కొప్పుల ప్రవీణ్‌కుమార్, ఎ.జంగారెడ్డి, కస్బా శ్రీనివాస్‌రావు, దుద్దిళ్ల శ్రీనివాస్, బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, చరగని దయాకర్, పీసరి మహిపాల్‌రెడ్డి, గజ్జెలకాంతం, ఈదుపుగంటి సుబ్బారావు, చకిలం రాజేశ్వరరావు, ఈర్ల కొమరయ్య, ఎ.రవిబాబు, నాగ సీతారాములు, శానెం శ్రీనివాస్‌గౌడ్, పృథ్వీచౌదరి వేముల, అంబడి రాజేశ్వర్, డీడీ వెంకట్‌రాజ్, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్‌గౌడ్, కాట్ల రంగారావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, మాడు సత్యనారాయణగౌడ్, తోపాజీ అనంత కిషన్, వి.రామారావుగౌడ్, అచ్యుత్ రమేష్‌బాబు, పెద్దనోళ్ల బాల మురళీకృష్ణ(చిన్న), ఎం.రాజీవ్‌రెడ్డి, షమీమ్ ఆఫ్రా, ఈవీ శ్రీనివాస్‌రావు, మిథున్‌రెడ్డి, అమొగోత్ వెంకటేష్‌పవార్, రాయగిరి కల్పనాయాదవ్, రాజేష్ కపిపాక, రహమత్ హుస్సేన్, పి.ప్రసన్నకుమార్ శర్మ, మహమ్మద్ అసదుద్దీన్, నందిమల్ల యాదయ్య ముదిరాజ్, దైదా రవీందర్, ఉప్పల శ్రీనివాస్‌గుప్త, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, జి.నాగభూషణం, ఉపేందర్‌రెడ్డి, ధర్మారావు, నూతి సత్యనారాయణగౌడ్, దుర్గాప్రసాద్, సి.వెంకట గోవింద్‌రావు, పెండ్లి శ్రీనివాసులురెడ్డిలు ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు.

వీరే కొత్త ఉపాధ్యక్షులు

ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజ్ సారయ్య, నేతలు... కుమార్‌రావు, ఝాన్సీరెడ్డి, బండి రమేశ్, కొండ్రు పుష్పలీల, కోట నీలిమ, కైలాశ్‌కుమార్, నమిండ్ల శ్రీనివాస్, ఆత్రం సుగుణ, గాలి అనిల్‌కుమార్, చిట్ల సత్యనారాయణ, లకావత్ ధనవంతి, ఎం.వేణుగౌడ్, కొమిరెడ్డి వినయ్‌రెడ్డి, కొండేటి మల్లయ్య, ఎం.ఎ.ఫహీం, సురేష్‌కుమార్, బొంతు రాంమోహన్, ఆఫ్సర్ యూసుఫ్‌జాహీ, ఎస్.జగదీశ్వర్‌రావు, ముజాహిద్ ఆలంఖాన్, గుమ్ముల మోహన్‌రెడ్డి, చిన్నపటల సంగమేశ్వర్‌లు ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.




మొదటి పేజీ తరువాయి

# గంధమల్ల, మూసీలకు

## కాళేశ్వరం జలాలే ఆధారం

ఈ కబురు,హైదరాబాద్: గంధమల్ల జలాశయం, మూసీ ప్రక్షాళనకు కాళేశ్వరం జలాలే ఆధారమని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ నుంచే ఇక్కడికి నీటిని తరలించాల్సి ఉంటుందని చెప్పారు. 'కాళేశ్వరం' కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం బీఆర్కే భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. "కాళేశ్వరం గురించి కొంతమంది కూలేశ్వరమంటూ మాట్లాడుతున్నారు. కాళేశ్వరంలో వంద భాగాలున్నాయి. మూడు బ్యారేజీలు, 16 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ. టన్నెల్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 1,531 కి.మీ. గ్రావిటీ కాలువలున్నాయి. ఇటీవలే గంధమల్ల రిజర్వాయర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఇక్కడికి నీళ్లు మల్లన్నసాగర్ నుంచే వస్తాయి. ఇది కాళేశ్వరంలో అంతర్భాగమే. మూసీ సుందరీకరణలో భాగంగా హైదరాబాద్‌కు నీళ్లు తెస్తామంటున్నారు. 30 టీఎంసీలను హైదరాబాద్‌కు తరలిస్తామని అంటున్నారు. ఈ జలాలకు ప్రభుత్వం కాళేశ్వరంపై ఆధారపడాల్సిందే. మరి కాళేశ్వరం కూలిందని ఎలా అంటారు. ప్రభుత్వ డొల్లతనం బయటపడింది. ఎప్పటికైనా కాళేశ్వరమే తెలంగాణకు జీవధార. మహారాష్ట్ర, దిల్లీ, ఉమ్మడి ఏపీల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించడంలో, పనులు చేపట్టడంలో అప్పటి ఉమ్మడి ఏపీలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నాడు మంత్రులుగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు ఏమీ చేయలేకపోయారు. నీళ్ల కోసం జరిపిన పోరాటాల నుంచి ఉద్భవించిన తెలంగాణ ప్రభుత్వం రైతులకు వీలైనంత త్వరగా నీళ్లు ఇచ్చేందుకు సీడబ్ల్యూసీ, వ్యాప్కోస్ సర్వే నివేదికల ప్రకారం తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు స్థలాన్ని మార్చింది" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

భారాస శ్రేణుల నినాదాలు

సోమవారం ఉదయం తెలంగాణ భవన్‌కు చేరుకున్న హరీశ్‌రావు.. కేటీఆర్, ఇతర నేతలతో మాట్లాడారు. అనంతరం బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సంజయ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, సునీతా లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఆయన వెంట వచ్చారు. భారాస శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని జై తెలంగాణ, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేసీఆర్‌తో హరీశ్‌రావు భేటీ

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో హరీశ్‌రావు సోమవారం సమావేశమయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు విచారణకు హాజరైన హరీశ్‌రావు.. అనంతరం నేరుగా ఎర్రవల్లి వెళ్లారు. కేసీఆర్‌ను కలిసి కాళేశ్వరం కమిషన్ విచారణ గురించి వివరించారు. జస్టిస్ ఘోష్ అడిగిన ప్రశ్నలు, తాను ఇచ్చిన సమాధానాల గురించి ఆయనకు హరీశ్‌రావు వివరించినట్లు తెలిసింది. ఈ నెల 11న (బుధవారం) కమిషన్ ముందు విచారణకు కేసీఆర్ హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పలు అంశాలపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?: రాహుల్ విమర్శలు




వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.

మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు.

నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి గాయాలైన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

# తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకనే మేడిగడ్డకు..



ఈ కబురు, హైదరాబాద్: "తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకనే మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చాం. ప్రాజెక్టుల పునరాకృతికి అప్పటి సీఎం కేసీఆర్ మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. పలు ప్రాజెక్టులపై ఉప సంఘం అధ్యయనం చేసి.. నివేదిక ఇచ్చిన తర్వాతే కాళేశ్వరం ప్రాజెక్టు, బ్యారేజీల నిర్మాణాలు జరిగాయి. ఈ ప్రాజెక్టులో అన్ని పనులకూ మంత్రివర్గ ఆమోదం ఉంది" అని నీటిపారుదల శాఖ మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం న్యాయవిచారణ కమిషన్ ఎదుట పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు సోమవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతా నిజమే చెబుతానంటూ ప్రమాణం చేసిన హరీశ్‌రావు.. పలు జీవోలు, సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర ప్రభుత్వం, ఈఎన్సీ, కమిటీలకు సంబంధించిన లేఖలను కమిషన్‌కు ఆధారాలుగా అందజేశారు. హైదరాబాద్‌లో బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో 42 నిమిషాలపాటు హరీశ్‌రావును జస్టిస్ ఘోష్ విచారించారు. జీవో 655 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం పాత్ర గురించి కమిషన్ ప్రశ్నించగా.. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులకు నీటి కేటాయింపులకు సంబంధించి సీడబ్ల్యూసీ నుంచి అనుమతులు, అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలన్నింటిపైనా అధ్యయనానికి, ప్రాజెక్టుల పునరాకృతికి నన్ను ఛైర్మన్‌గా, అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావులు సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. ప్రాణహితచేవెళ్లను రెండు భాగాలుగా నిర్మించాలని కమిటీ నివేదిక ఇచ్చింది" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

148 మీటర్ల స్థాయిలోనే నిర్మించుకోవాలన్న మహారాష్ట్ర

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించడానికి కారణాలేంటన్న ప్రశ్నకు హరీశ్‌రావు సమాధానం ఇస్తూ.. "ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు మహారాష్ట్ర అంగీకరించడం లేదని గుర్తించి 2014 జులై 23న ఆ రాష్ట్రంతో సంప్రదింపులు జరిపాం. ఆ రాష్ట్ర మంత్రి హసన్ ముష్రిఫ్‌తో సమావేశమయ్యాం. ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డికి గతంలో తమ సీఎం పృథ్వీరాజ్ చవాన్ లేఖ రాశారని, తుమ్మిడిహెట్టి సమీపంలో 152 మీటర్ల వద్ద నుంచి నీటిని తీసుకెళ్లేలా ప్రాజెక్టు నిర్మాణానికి తాము అంగీకరించబోమని అందులో పేర్కొన్నారని ఆయన చెప్పారు. ఇప్పటికే ప్రాజెక్టుపై తమ రాష్ట్రంలో ఆందోళనలు ఉన్నాయని, మరో ఐదు నెలల్లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఉన్నాయని.. ఆ తర్వాత చర్చిద్దామని అన్నారు. అనంతరం ఆ రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పాటైంది. 2015 ఫిబ్రవరి 17న ఆ రాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు నేతృత్వంలో అక్కడి రాజ్‌భవన్‌లో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో తెలంగాణ సీఎం కేసీఆర్ భేటీ అయ్యారు. ముంపు పరిహారం ఎంత అడిగితే అంత ఇస్తామని చెప్పారు. గతంలో ఆందోళన చేసిన తామే ఎలా అనుమతులు ఇచ్చేదంటూ ఫడణవీస్ తిరస్కరించారు. 148 మీటర్ల స్థాయిలో నిర్మించుకోవాలని సూచించారు.

2007లో ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు పనులు ప్రారంభమైనా.. ఏడేళ్లపాటు మహారాష్ట్రను ఉమ్మడి ఏపీలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పించలేదు. కేంద్రంలో యూపీఏ, మహారాష్ట్ర, ఏపీలలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా.. హెడ్ వర్క్స్‌కు అనుమతులు తేలేదు. ఈ క్రమంలో నీటి లభ్యతపై సీడబ్ల్యూసీకి రాష్ట్రం లేఖ రాసింది. తుమ్మిడిహెట్టి వద్ద 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 165 టీఎంసీలు అందుబాటులో ఉండగా... భవిష్యత్తులో ఎగువ రాష్ట్రాలు వినియోగించే వాటా తీసివేస్తే 63 టీఎంసీలే అందుబాటులో ఉంటాయని 2015 ఏప్రిల్ 1న రాష్ట్రానికి సీడబ్ల్యూసీ లేఖ రాసింది. ఎగువన వినియోగించుకుంటే భవిష్యత్తులో తెలంగాణ అవసరాలకు నీళ్లు ఉండవని పేర్కొంది. ప్రాణహితచేవెళ్ల ద్వారా 16 లక్షల ఎకరాలకు నీరందించేందుకు వీలుగా అక్కడ నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ 2008 జులై 12నే లేఖ ద్వారా స్పష్టం చేసింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా నీటి లభ్యత, ఎత్తిపోతలపై మరోమారు సమీక్షించాలని 2015లో ప్రాజెక్టు అథారిటీకి రెండు లేఖలు రాసింది. ఈ ప్రాజెక్టులో ప్రతిపాదించిన రిజర్వాయర్లు రాష్ట్ర అవసరాలకు తగినట్లు లేవని, కృత్రిమ రిజర్వాయర్లు అవసరమని సీడబ్ల్యూసీ పేర్కొంది. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ఎత్తును 148 మీటర్లకు కుదిస్తే... 48 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉంటాయని 2016 ఫిబ్రవరి 18న సీడబ్ల్యూసీ మరో లేఖలో పేర్కొంది. మహారాష్ట్ర అభ్యంతరాలు, సీడబ్ల్యూసీ సిఫార్సుల మేరకు నీటిని తీసుకునే ప్రాంతాన్ని మేడిగడ్డకు మార్చాల్సి వచ్చింది. దీనిలో భాగంగానే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది. దీనిపై అధ్యయనానికి విశ్రాంత ఇంజినీర్లతో నిపుణుల కమిటీని నాడు కేసీఆర్ ఏర్పాటు చేశారు. ప్రాణహిత, గోదావరి కలిసేచోట మేడిగడ్డ వద్ద 283 టీఎంసీలు అందుబాటులో ఉంటాయని సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. 2016 జులై 17న వ్యాప్కోస్ లైడార్ సర్వే చేసి.. మూడు బ్యారేజీలు నిర్మించి 160 టీఎంసీలను ఎత్తిపోయవచ్చని పేర్కొంది. మూడు బ్యారేజీల నిర్మాణానికి ప్రాంతాలను సూచిస్తూ రూ.13,593 కోట్లతో నిర్మించవచ్చని సూచించింది. ఈ క్రమంలో పాత ప్రాణహితచేవెళ్లలోని ఆరు లింక్‌లను కాళేశ్వరంలోకి ప్రభుత్వం మార్చింది" అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారని, బ్యారేజీల నిర్మాణాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందా అని కమిషన్ ప్రశ్నించగా 2015 ఏప్రిల్ 13న వ్యాప్కోస్‌ను సర్వే చేయాలని ప్రభుత్వం కోరగా... 2016 జులై 17న నివేదిక ఇచ్చిందని, ఆ నివేదికకు పరిపాలనపరమైన అనుమతులతోపాటు అన్ని రకాల అనుమతులను మంత్రివర్గం ఇచ్చిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

నీటిపారుదలశాఖకు నిబంధనలు మార్చే అవకాశం

బ్యారేజీల టెండర్లు కుదిరాక కాంట్రాక్ట్ నిబంధనలు మార్చారా అని కమిషన్ ప్రశ్నించగా.. నిర్మాణ ప్రాంతం, పనులకు అనుగుణంగా నిబంధనలను మార్చేందుకు నీటిపారుదలశాఖకు అవకాశం ఉంటుందని, అనివార్య పరిస్థితుల్లో ఈ అంశాలపై సిఫార్సు చేసేందుకు వీలు లేకపోలేదని హరీశ్‌రావు తెలిపారు. బ్యారేజీల స్థలాల మార్పునకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 28 గురించి ప్రశ్నించగా.. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించే బాధ్యతను నిపుణుల కమిటీకి ప్రభుత్వం అప్పగించిందని ఆయన తెలిపారు. మేడిగడ్డ నుంచి మధ్య మానేరుకు నేరుగా నీటిని ఎత్తిపోయడానికి వీలులేదని కమిటీ చెప్పిందని, ఈ మార్గంలో ఎన్టీపీసీ, బొగ్గు గనులు ఉన్నట్లు తెలిపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎన్ని నీళ్లను నిల్వ చేసుకోవచ్చని కమిషన్ ప్రశ్నించగా.. 141 టీఎంసీలని హరీశ్‌రావు సమాధానమిచ్చారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దన్నది తప్పుడు ప్రచారమేనని పేర్కొన్నారు.

ప్రాజెక్టులను వేగంగా నిర్మించేందుకే కార్పొరేషన్

కాళేశ్వరం కార్పొరేషన్ పాత్ర, అధికారాలు ఏమిటని కమిషన్ ప్రశ్నించింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం సాగిందని, కేసీఆర్ ముందుండి నడిపించారని, రాష్ట్రం ఏర్పాటయ్యాక శరవేగంగా ప్రాజెక్టులు నిర్మించి నీటిని ఇవ్వాలనేది ప్రధానోద్దేశమని హరీశ్‌రావు తెలిపారు. ప్రాజెక్టులకు భారీగా నిధులు అవసరమని గుర్తించి.. రుణాల కోసం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మంత్రివర్గ ఆమోదం ఉందని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచే రుణాలు సేకరించామని తెలిపారు. కార్పొరేషన్ రుణాలు, వడ్డీల చెల్లింపులకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించారా అన్న ప్రశ్నకు లేదని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా వచ్చే రాబడితోనే రుణాల చెల్లింపులు చేయాలని భావించారా అని ప్రశ్నించగా.. నీటిని పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించడం ద్వారా వచ్చే రాబడితో రుణాల చెల్లింపులకు వీలుందని, కానీ 201921 మధ్య కొవిడ్ వ్యాప్తితో గండి పడిందన్నారు. మెదక్‌లో కోకాకోలా పరిశ్రమకు కూడా నీళ్లు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందన్నారు. కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయింపులు, రుణాలకు ప్రభుత్వ గ్యారంటీపై ప్రశ్నలకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని, రుణాలకు ప్రభుత్వ గ్యారంటీ ఉందని హరీశ్‌రావు తెలిపారు.

సాంకేతికపరమైన నిర్ణయంతోనే అన్నారం, సుందిళ్ల స్థలాల మార్పు

బ్యారేజీల్లో పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు నీటిని నింపాలని ఎవరు ఆదేశించారని, ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు జారీ చేసిందా అన్న కమిషన్ ప్రశ్నలకు.. ఇది సాంకేతికపరమైన అంశమని, ప్రభుత్వం నుంచి ఎవరూ ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. నీటిని నిల్వ చేయాలని ఇంజినీర్లే నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు గుత్తేదారులతో 2016లోనే ఒప్పందం కుదిరాక 2018లో ఫ్లడ్ బ్యాంకులు, వరద కాలువలు నిర్మించాలనుకోవడం ప్రణాళికలోపం కాదా అని కమిషన్ ప్రశ్నించగా.. ఈ పనుల నిర్వహణ బాధ్యత ఇంజినీర్లదని, ప్రభుత్వానిది కాదని ఆయన పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాలను మార్చాలని హైపవర్ కమిటీ నిర్ణయించిందా అన్న ప్రశ్నకు.. ఇది సాంకేతికపరమైన అంశమని, రాజకీయ నాయకులకు దీనిపై అవగాహన ఉండదని చెప్పారు. నీటిపారుదల శాఖ, ఇంజినీర్లు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. అన్నారం నుంచి సుందిళ్లకు కాలువ దూరం తగ్గించడానికి, నీటి ఎత్తిపోతల హెడ్‌ను మార్చడానికి సుందిళ్ల బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని మార్చామని.. అదే తీరులో అన్నారం స్థలం కూడా మార్చామని తెలిపారు. దీనికి హైపవర్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. హైపవర్ కమిటీ నిర్ణయం తీసుకున్నా, వ్యాప్కోస్ సలహా కూడా తీసుకోవాలి కదా అని కమిషన్ ప్రశ్నించగా.. హైపవర్ కమిటీలో వ్యాప్కోస్ సంస్థ ప్రతినిధి కూడా సభ్యులుగా ఉన్నారని, ఆ సంస్థ, హైపవర్ కమిటీ కలసి బ్యారేజీల నిర్మాణ ప్రాంతాల మార్పునకు ఆమోదం తెలిపాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. వ్యాప్కోస్ సూచనల కన్నా ముందే ఈ మార్పులు చేశారా అన్న ప్రశ్నకు.. ఆ సంస్థ నుంచి లేఖ వచ్చాకే మార్పు చేశామని తెలిపారు. బ్యారేజీల స్థలాల మార్పు అనేది కొత్తేమీ కాదని.. గతంలో నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, సమ్మక్కసాగర్ బ్యారేజీల స్థలాలను మార్చారని సమాధానమిచ్చారు. బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి గుత్తేదారు సంస్థలకు స్థలం అప్పగింతలో జాప్యం చోటుచేసుకుందా అన్న ప్రశ్నకు తనకు గుర్తున్నంతవరకు పెద్దగా జాప్యం జరగలేదని హరీశ్‌రావు చెప్పారు.

# 'మహాలక్ష్మి'తో నిలదొక్కుకున్న ఆర్టీసీ



ఈ కబురు, సూర్యాపేట: ప్రజాప్రభుత్వం వచ్చాక తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ ఆర్థికభారం నుంచి బయటపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి, మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి సూర్యాపేట బస్ డిపోలో సోమవారం 45 ఎలక్ట్రిక్ బస్సులను భట్టి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. "రాష్ట్రంలో మహిళలందరూ ఉచిత ప్రయాణం చేసేలా మహాలక్ష్మి పథకం తీసుకొచ్చాం. దీనిద్వారా ఆర్టీసీ ఏమవుతుందోనని చాలామంది ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇంతవరకు 182 కోట్ల జీరో టికెట్లను వినియోగించుకున్నారు. ఆ టికెట్లను వాడుకున్న మహిళల తరఫున రాష్ట్ర ప్రభుత్వం రూ.6,088 కోట్లు ఆర్టీసీకి జమచేసింది. దీంతో ఈరోజు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గడువుతీరిన డీజిల్ బస్సుల్ని పక్కనపెట్టి పెద్దఎత్తున ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళుతున్నాం. హైదరాబాద్ నగరాన్ని ఆహ్లాదకర ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఓఆర్ఆర్ లోపల 2,800 ఎలక్ట్రిక్ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చాం. 2027 నాటికి ఈబస్సుల సంఖ్య మరింత పెంచుతాం" అని భట్టి పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్థలను ముందుకు నడిపిస్తున్నామన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. "గతంలో అసలు ఆర్టీసీ ఉంటుందా అనే సందేహం ఉండేది. నేడు చాలా అభివృద్ధి చెందింది" అని అన్నారు. అనంతరం మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కొంతదూరం ఈబస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎస్పీ నరసింహ, పర్యాటక సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం సేకరణ

ఈ కబురు : రాష్ట్రంలో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈప్రభుత్వం కొనుగోలు చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్‌పాలన చివరి జూన్ 8 నాటికి నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. వానా కాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అయిన ధాన్యం పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు.

2023 యాసంగి సీజన్ లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే మా ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. అదే విదంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతులకు తమ సర్కార్ రూ. 15,121 కోట్లు చెల్లించామన్నారు. అదే గత యాసంగి సీజన్ లో అప్పటి ప్రభుత్వం 9.81 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం సేకరణ చేసి రూ. 5,982 కోట్లు చెల్లించిందన్నారు. చెల్లింపులలో కూడా బీఆర్ఎస్ హయాంలో యాసంగి సీజన్ లో జూన్ 8 నాటికి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రస్తుత ప్రభుత్వం 9,139 కోట్లు అధికంగా చెల్లించామన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా 2023 యాసంగి సీజన్ తో పోల్చుకుంటే అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడిందన్నారు. గత పాలకులు గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం నిరుపయోగంగా మారినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి చేసుకోవడం వ్యవసాయ చరిత్రలోనే చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్

## ముఖ్యపాత్ర పోషించాలి : చంద్రికా ప్రసాద్



సమావేశంలో పాల్గొన్న చంద్రికా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ సభ్యులు

ఈకబురు, శేరిలింగంపల్లి : రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పి.చంద్రికా ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ లో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. చంద్రికా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి పామేన ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 12 డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీలు, నియోజకవర్గ పరిధిలోని బ్లాకులు, మండల కమిటీలు పూర్తిచేసుకున్నట్లు తెలిపారు. బూత్ కమిటీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ నియోజకవర్గ పరిధిలో మహిళా కాంగ్రెస్ ముందుకు వెళుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ ఒక ముఖ్య పాత్ర వహించాలని, ఇందుకోసం ప్రతి నెల మొదటి వారంలో జిల్లాస్థాయి ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ తో పాటు నాయకత్వ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని, భవిష్యత్తు లో జరిగే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపులో మహిళా కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ, బ్లాక్ బి అధ్యక్షురాళ్లు శ్రీదేవి,భాగ్యలక్ష్మి, జిల్లా సెక్రెటరీ రాణి, డివిజన్ అధ్యక్షురాళ్లు వి.రాజ్యలక్ష్మి, విమల, కే. లక్ష్మి, శ్రీజ్యోతి, సుప్రజా, కమిటీ సభ్యులు జి.జ్యోతి, కే. సౌందర్య, వై. నాగలక్ష్మి , కరుణశ్రీ, పద్మ, గాయత్రి, కృష్ణకుమారి, విజయలక్ష్మి, మౌనిక, స్వప్న, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్ లో వరద కట్టడికి చర్యలు..

**వరద కాలువలను పరిశీలించన హైడ్రా కమిషనర్**

ఈకబురు, శేరిలింగంపల్లి : ఐటీ కారిడార్ లోని వరద ముంపు నివారణకు హైడ్రా నడుం బిగించింది. మాధాపూర్‌లోని వరద ముప్పు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుందా లేదా.. ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత ఉండదని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వర్షాకాలంలో నీటి నిలువ స్థాయిని తగ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించారు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషనర్ కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో ఎంత మొత్తంలో ఉంది.. ఔట్ ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తిరిగి పరిశీలించారు. చెరువులోపల తూములను, గేట్లను కూడా తిలకించారు. ఇందులో ఏ గేటు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

**త్వరలో దుర్గం చెరువుపై సమీక్ష..**

దుర్గం చెరువులో నీటిమట్టం నిర్వహణపై ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువలను విస్తరించాల్సిన ఆవసరం ఉన్నా.. వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తగ్గించడానికి వీలవుతుందా అనే విషయమై ఇందులో చర్చించనున్నారు. దుర్గం చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతో పాటు.. వరద కాలువకు ఉన్న ఆటంకాలను కూడా పరిశీలించారు. అలాగే దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అలాగే అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



మాదాపూర్ లో నాలాలు, వరద కాలువలను పరిశీలిస్తున్న రంగనాథ్



మాదాపూర్ లో నాలాలు, వరద కాలువలను పరిశీలిస్తున్న రంగనాథ్

# 11 ఏళ్ల మోదీ పాలన.. ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా



**ఈ కబురు,దిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీనేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు.**

**"దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్ షా కొనియాడారు.**

**2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు.**

**రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్ముకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్'తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.**

# రగులుతున్న లాస్ ఏంజెలెస్

ఈ కబురు,లాస్ ఏంజెలెస్: అక్రమ వలసదారుల అరెస్టుతో అగ్గి రాజుకున్న అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరంలో నిరసనల పర్వం కొనసాగుతోంది. మూడో రోజైన ఆదివారం వేలమంది జనం వీధుల్లోకి వచ్చారు. అత్యంత కీలకమైన జాతీయ రహదారిని దిగ్బంధించారు. స్వీయ డ్రైవింగ్ కార్లకు నిప్పు పెట్టారు. అల్లర్లను అణచివేసేందుకు నేషనల్ గార్డులను ట్రంప్ ప్రభుత్వం మోహరించడంతో ప్రజల్లో ఆగ్రహం మరింత పెల్లుబికింది. ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు బాష్పవాయువు, రబ్బర్ బుల్లెట్లను, చెవులు చిల్లులు పడే శబ్దాలను ప్రయోగించారు. 40 లక్షల మంది జనాభా ఉన్న లాస్ ఏంజెలెస్‌లోని డౌన్‌టౌన్ అల్లర్లకు కేంద్ర స్థానంగా నిలిచింది. అక్కడి పలు మార్గాలను ఆందోళనకారులు దిగ్బంధించారు. ఈ ప్రాంతంలోకి 300 మంది నేషనల్ గార్డులు రావడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. చట్టవిరుద్ధంగా సమావేశం కావడాన్ని పోలీసులు నిషేధించడంతో ఆదివారం సాయంత్రానికి పలువురు ఆందోళనకారులు వెళ్లిపోయారు. మిగిలిన వారిని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధం కాగా.. వారు కొన్ని వస్తువులను, కాంక్రీట్ ముక్కలను, రాళ్లను విసిరారు. వీటి నుంచి తమను తాము రక్షించుకునేందుకు పోలీసులు వంతెన కిందకు వెళ్లి దాక్కోవాల్సి వచ్చింది. ఆందోళనకారుల దాడుల నుంచి జాతీయ కార్యాలయాలను, నిర్బంధ కేంద్రాలను రక్షించడానికి నేషనల్ గార్డులను రంగంలోకి దించారు. ఆందోళనలను కొనసాగిస్తున్న వారిని అడ్డుకునేందుకు భారీగా పోలీసులను వినియోగించినట్లు లాస్ ఏంజెలెస్ పోలీసు చీఫ్ మెక్ డొనెల్ తెలిపారు. డజన్ల మంది ఆందోళనకారులను అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో పోలీసులపైకి మద్యం సీసాను విసిరేసిన వ్యక్తితోపాటు ద్విచక్ర వాహనంతో దూసుకొచ్చిన వ్యక్తి ఉన్నారు. మరోవైపు ఫేస్ మాస్కులతో ఉన్న ఆందోళనకారులను అరెస్టు చేయాలని. లాస్ ఏంజెలెస్ వీధుల్లో తుపాకులు, రక్షణ కవచాలతో నేషనల్ గార్డులు భుజం భుజం కలిపి నిల్చున్నారు. వారిని చూసి ఆందోళనకారులు షేమ్ షేమ్ అంటూ నినదించారు. వెళ్లిపోవాలని డిమాండు చేశారు. నేషనల్ గార్డుల తర్వాత పోలీసులు వరుస కట్టారు. ఆందోళనకారులవైపు కదులుతూ వారిని చెదరగొట్టేందుకు వీధుల్లో పొగ బాంబులను వేశారు. ఆ వెంటనే మూక నియంత్రణ కోసం రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. దీంతో ఆందోళనకారులంతా 101 ఫ్రీవేపైకి వెళ్లి దిగ్బంధించారు. స్టేట్ పెట్రోలింగ్ అధికారులు.. వచ్చి వారిని ఖాళీ చేయించారు. అక్కడికి సమీపంలోనే నాలుగు స్వీయ డ్రైవింగ్ కార్లకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. పక్కనే ఉన్న విద్యుత్తు నేషనల్ గార్డులను ఉపసంహరించాలని అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆదివారం మధ్యాహ్నం కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ లేఖ రాశారు. ఇది రాష్ట్ర సార్వభౌమత్వాన్ని కాలరాయడమేనని ఆక్షేపించారు. దీనిపై దావా వేయనున్నట్లు తెలిపారు. ఇది చట్ట విరుద్ధమని, అనైతికమని, రాజ్యాంగ విరుద్ధమని న్యూసమ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయకుండా ఒక రాష్ట్రంలో నేషనల్ గార్డులను నేరుగా మోహరించడం కొన్ని దశాబ్దాల్లో ఇదే ప్రథమం. ఈ చర్యవల్లే ఆందోళనలు పెరిగాయని న్యూసమ్‌తోపాటు లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ స్పష్టం చేశారు.లాస్ ఏంజెలెస్‌లో హింసను ప్రేరేపించేవారున్నారని, వారిని అలా వదిలేయలేమని ట్రంప్ స్పష్టం చేశారు. లాస్ ఏంజెలెస్‌లో నేషనల్ గార్డులను రంగంలోకి దింపాలనే ట్రంప్ నిర్ణయాన్ని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సమర్థించారు. కాలిఫోర్నియా గవర్నర్, లాస్ ఏంజెలెస్ మేయర్.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ట్రంప్ చేసిన పోస్టును షేర్ చేశారు. దీంతోపాటు జేడీ వాన్స్ పోస్టులను రీపోస్టు చేశారు.

## రగులుతున్న లాస్ ఏంజెలెస్.. రణరంగంలా వీధులు..!

ఈ కబురు: అమెరికాలోని అందాల నగరం లాస్ ఏంజెలెస్ వలసదారుల ఆందోళనలు.. దాడులతో రణరంగంలా మారింది. సిటీలోని వాణిజ్య ప్రాంతమైన డౌన్‌టౌన్‌లో ఎవరూ గుమికూడ వద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ భద్రతా దళాలు ఆందోళనకారులను చెదరగొట్టే క్రమంలో ఓ రిపోర్టర్‌కు రబ్బరు తూటా తగిలింది. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) విభాగానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న 2,000 మంది ఆందోళనకారులు డౌన్‌టౌన్‌లోని ప్రధాన హైవేను తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఇక్కడ సెల్ఫ్‌డ్రైవింగ్ కార్లకు వారు నిప్పు పెట్టారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో 101 ఫ్రీవేను ఆందోళనకారులు అడ్డుకొన్నారు. దీంతో అధికారులు ఆ మార్గాన్ని మూసేశారు. ఆందోళనకారులు పోలీసులపై రకరకాల వస్తువులు విసిరి దాడికి యత్నించారు. చాలా పోలీసు వాహనాలు తగలపెట్టారు. పసిఫిక్ సముద్రం పక్క నుంచి ఈ మార్గం దాదాపు 1500 మైళ్లు ప్రయాణిస్తుంది. ట్రంప్ చర్యలకు మస్క్ మద్దతు..! గత కొన్నాళ్లుగా ట్రంప్‌నకు బద్ధవిరోధిలా ప్రవర్తిస్తున్న మస్క్.. తాజాగా లాస్ ఏంజెలెస్ నేషనల్ గార్డ్‌లను రంగంలోకి దింపాలనే ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించడం విశేషం. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టాడు. కాలిఫోర్నియా గవర్నర్, లాస్ ఏంజెలెస్ మేయర్‌లు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ట్రంప్ చేసిన పోస్టు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశాడు. దీంతోపాటు జేడీ వాన్స్ పోస్టులను కూడా రీపోస్టు చేశాడు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లాస్ ఏంజెలెస్ స్థానిక నాయకత్వం మధ్య ఘర్షణ కూడా పెరుగుతోంది. తాజాగా ఆ నగర మేయర్ కరెన్ బాస్ మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళనలు జరగాలన్నారు. ఇక ట్రంప్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. "లాస్ ఏజెంలెస్‌లోని పరిస్థితిని రెచ్చగొట్టింది పాలకవర్గమే. పని ప్రాంగణాలు వంటి వాటిపై దాడులు నిర్వహించి తల్లిదండ్రులు, పిల్లలను వేధిస్తే.. సాయుధ బలగాలతో వీధుల్లో కవాతు చేయించి.. మీరు ప్రజల్లో భయం, ఆందోళన సృష్టిస్తున్నారు'' అని పేర్కొన్నారు.

ఈ నగరంలో ఆందోళనలను అణిచివేయాలని 2,000 మంది నేషనల్ గార్డ్స్‌ను ట్రంప్ కార్యవర్గం సిద్ధం చేసింది. ఇప్పటికే 300 మంది ఆ నగరానికి చేరుకొన్నారు. "ఒకప్పుడు అమెరికాలో గొప్ప నగరమైన లాస్ ఏంజెలెస్‌ను అక్రమ వలసదారులు క్రిమినల్స్ ఆక్రమించుకొన్నారు'' అని సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు



# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్‌రావుపై 8గంటల పాటు సిట్ ప్రశ్నల వర్షం!




ఈ కబురు, హైదరాబాద్: ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు సిట్ అధికారుల ప్రశ్నలకు మౌనం దాల్చారు. సుదీర్ఘ ఎదురుచూపుల తర్వాత సోమవారం ఎట్టకేలకు ఆయన సిట్ ముందుకు వచ్చారు. ఇప్పటి వరకూ దర్యాప్తులో వెల్లడైన ఆధారాలను ముందు పెట్టి మరీ అధికారులు అడిగిన ప్రశ్నలు ఆయనను కొంత కలవరపాటుకు గురిచేసినట్లు, దాంతో వాటికి ఎలాంటి సమాధానం చెప్పాలో తెలీక మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆధారాల ధ్వంసానికి సంబంధించి సూటిగా సమాధానం చెప్పిన ఆయన.. ప్రణీత్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటైన స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్ (ఎస్ఓటీ) గురించి మాత్రం ఎంత ప్రశ్నించినా జవాబివ్వలేదు. సుదీర్ఘ ప్రయాణం చేసి ఉండటంతో దర్యాప్తు అధికారులు కూడా ఆయనను ఎక్కువ ప్రశ్నలు అడగలేదు. విమానాశ్రయంలో కూడా బాగా ఆలస్యమైందని, సరైన విశ్రాంతి లేదని ప్రభాకర్‌రావు చెప్పడంతో మధ్యమధ్యలో విరామమిస్తూ నిర్దిష్టమైన ప్రశ్నలు మాత్రమే సంధించారు. 11న మరోమారు విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు ఇచ్చారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లోని సిట్ కార్యాలయానికి ఉదయం 11 గంటల సమయంలో కుమారుడితో కలిసి వచ్చిన ప్రభాకర్‌రావును అధికారులు 8 గంటలు విచారించారు. రాజకీయ లబ్ధి కోసం అప్పటి భారాస ప్రభుత్వం అడ్డగోలుగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిలో నిజాలు నిగ్గు తేల్చాలని పట్టుదలతో ఉంది. ఎస్ఐబీ అధిపతి హోదాలో ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, అప్పటి ప్రభుత్వ సూచన మేరకు ఆయన నడుచుకున్నారన్నది అభియోగం. దాంతో ఈ కేసు దర్యాప్తులో ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నలు వాంగ్మూలం ఇచ్చారు. 2023 శాసనసభ ఎన్నికలతోపాటు అంతకు ముందు జరిగిన మునుగోడు ఉపఎన్నికలో ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయాలన్న వివరాలతో ప్రణీత్‌రావు ఆధ్వర్యంలో ఎస్ఓటీ ఏర్పాటు చేసినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. ఇందులో అనేక మంది రాజకీయ నాయకుల పేర్లు ఉన్నాయి. దాంతో అసలు ఎస్ఓటీ లక్ష్యం ఏమిటి, దీన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది, ట్యాప్ చేయాల్సిన వారి పేర్లు ఎవరు చెప్పేవారు? అని సిట్ అధికారులు ప్రభాకర్‌రావును సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కాని ఆయన దీనికి సమాధానం ఇవ్వలేదు. అయితే ఎస్ఓటీ ఏర్పాటు చేయలేదని కూడా చెప్పకపోవడం గమనార్హం. ప్రణీత్‌రావు విచ్చలవిడిగా ట్యాపింగ్‌కు పాల్పడుతున్న సంగతి తెలుసా, తెలిస్తే ఎందుకు నివారించలేదు, అసలు ఆయన ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేస్తున్నాడో మీకు తెలుసా? అని అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన సరైన సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది.

ఆధారాల ధ్వంసం విధి నిర్వహణలో భాగమే.. '2023 ఎన్నికల్లో భారాస ఓడిపోగానే ఎస్ఐబీలో ఫోన్ ట్యాపింగ్‌కు వాడిన ఉపకరణాలన్నీ ప్రణీత్‌రావు ధ్వంసం చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు స్పందించలేదు, అసలు ఆధారాలు ధ్వంసం చేయమని ఎందుకు ఆదేశాలు ఇచ్చారు' అని అధికారులు ప్రశ్నించారు. ఆయన సమాధానమిస్తూ ఇదంతా తమ విధి నిర్వహణలో భాగమేనని, ఎస్ఐబీలో ఇది క్రమం తప్పకుండా జరుగుతుందని, అప్పుడు కూడా పైఅధికారులతో చెప్పిన తర్వాతే ఆధారాలు ధ్వంసం చేశామని స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. దీనివల్ల ఎన్నో ఏళ్ల నుంచి సేకరించి పెట్టుకున్న విలువైన సమాచారం కూడా ధ్వంసమైంది కదా అని అడిగినప్పుడు మాత్రం మళ్లీ మౌనం పాటించారని తెలుస్తోంది. తొలిరోజు విచారణలో వెల్లడించిన అంశాలను నమోదు చేశారు. వాటిని ఆయన చదివి సంతకం చేసిన తర్వాత ఇంటికి వెళ్లేందుకు అంగీకరించారు. డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ వెంకటగిరి కలిసి ప్రభాకర్‌రావును విచారించారు. విచారణ ప్రక్రియను వీడియో తీశారు.

# స్టార్ లింక్ నెలవారీ ప్లాన్ ₹3 వేలు? హార్డ్‌వేర్ ఖర్చూ ఎక్కువే!

ఈ కబురు: దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రారంభించేందుకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్‌కు మార్గం సుగమమైంది. ఇటీవలే డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి కీలక అనుమతులు పొందింది. భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్, రిలయన్స్ జియో ఇప్పటికే ఈ తరహా అనుమతులు అందుకున్నాయి. ఈ నేపథ్యంలో స్టార్ లింక్ సేవలకు సంబంధించిన ధర ఎంత ఉండొచ్చనే దానిపై చర్చ మొదలైంది. ఇప్పటికే వందకు పైగా దేశాల్లో సేవలందిస్తున్న స్టార్‌లింక్.. ఇటీవలే బంగ్లాదేశ్‌లోనూ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇందుకోసం హార్డ్‌వేర్ (డేటా రిసీవర్) ధరను రూ.33 వేలుగా నిర్ణయించింది. నెలవారీ ప్లాన్ ధరలు రూ.3 వేల నుంచి ప్రారంభం అవుతాయి. అదే ధరను భారత్‌లోనూ పెట్టొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ సీఎన్‌బీసీ-18 తన కథనంలో పేర్కొంది.

ఫైబర్‌తో పోలిస్తే ఎక్కువే దేశంలోని ప్రధాన నగరాలు, చిన్న చిన్న పట్టణాల్లో జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ వంటి ప్రముఖ టెలికాం కంపెనీలు బ్రాడ్‌బ్యాండ్ సేవలందిస్తున్నాయి. ఆయా కంపెనీల మధ్య ఉన్న పోటీ దృష్ట్యా ఉచిత ఇన్‌స్టలేషన్ అందిస్తున్నాయి. 100 ఎంబీపీఎస్ వేగంతో అపరిమిత డేటాను వెయ్యి రూపాయల లోపే అందిస్తున్నాయి. వీటికి ఓటీటీ, టీవీ ప్రయోజనాలు అదనం. దీంతో పోలిస్తే స్టార్ లింక్ ధర చాలా ఎక్కువ. అయితే, టెలికాం సిగ్నళ్లు అందని మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాల్లో స్టార్ లింక్ సేవలు ఉపయోగపడతాయి. సంప్రదాయ ఉపగ్రహాల నుంచి కాకుండా.. ఎల్‌ఈఓ (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాల ద్వారా ఈ సేవలను ఇస్తోంది. ఇవి భూమికి 550 కిలోమీటర్ల ఎగువన ఉంటాయి. ఇలాంటి శాటిలైట్లు స్టార్‌లింక్‌కు 7,000 ఉండగా.. క్రమంగా వీటి సంఖ్యను 40,000కు పెంచనుంది.

స్పెక్ట్రమ్ కేటాయించాకే.. ప్రస్తుతం లైసెన్స్ పొందిన సంస్థలు, వాణిజ్య శాట్‌కామ్ స్పెక్ట్రమ్ కోసం మరింత సమయం ఎదురుచూడాల్సి వస్తుంది. ఈ సేవల కోసం స్పెక్ట్రమ్ ధరలు నిబంధనలు, షరతులపై సిఫారసులను టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం తుది మార్గదర్శకాలు నిర్దేశించాక, స్పెక్ట్రమ్ కేటాయింపులు జరిగితేనే ఈ కంపెనీలు తమ సేవలను ప్రారంభించగలవు. దీనికితోడు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్ నుంచి కూడా ఆయా కంపెనీలు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఆపై అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలి. దీంతో శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి మరో ఏడాది గడువు పడుతుందనేది అంచనా.\






# ఆర్‌బీఐ బాటలోనే బ్యాంక్‌లు

## హెచ్‌డీఎఫ్‌సీ, బీవోబీ, పీఎన్‌బీలు తగ్గింపు

ఆర్‌బీఐ నిర్ణయానికి అనుగుణంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రుణ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ తన మార్జినల్ కాస్ట్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును (ఎంసీఎల్‌ఆర్) 10 బేసిస్ పాయింట్లు (0.10 శాతం) తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. జూన్ 7 నుంచే ఈ సవరణ అమల్లోకి వచ్చినట్లు తెలిపింది.తాజా తగ్గింపుతో ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్‌ఆర్ రేట్లు 8.90 శాతానికి దిగొచ్చాయి. మూడు నెలల ఎంసీఎల్‌ఆర్ రేటు సైతం 0.10 శాతం తగ్గి 8.95 శాతానికి పరిమితమైంది. ఆరు నెలలు, ఏడాది కాల ఎంసీఎల్‌ఆర్ 0.10 శాతం తగ్గి 9.05 శాతంగా ఉంది. రెండు, మూడేళ్ల కాల ఎంసీఎల్‌ఆర్ 9.20 శాతం నుంచి 9.10 శాతానికి తగ్గినట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. ప్రభుత్వరంగ బీవోబీ సైతం రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్)ను 0.50 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించింది.

దీంతో ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 8.15 శాతానికి తగ్గింది. జూన్ 7 నుంచే కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. రెపో రేటును అర శాతం తగ్గిస్తూ ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా రుణ గ్రహీతలకు బదిలీ చేసినట్టు బీవోబీ ప్రకటించింది. పీఎన్‌బీ సైతం ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్‌ను 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు, ఇది ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. దీంతో గృహ రుణ రేటు 7.45 శాతం నుంచి ప్రారంభం కానుంది.




# సీఈఓకు సహాయకారిగా ఏఐ

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కంపెనీ భవిష్యత్తు నాయకత్వం పనితీరుపై ఆసక్తికర ప్రకటన చేశారు. బ్లూమ్‌బర్గ్ టెక్ కాన్ఫరెన్స్‌లో పిచాయ్ పాల్గొని మాట్లాడారు. సంస్థ సీఈఓ తదుపరి నిర్ణయాలు తీసుకోవడానికి, రోజువారీ కార్యకలాపాల్లో సహాయపడటానికి కృత్రిమమేథ తోడుంటుందని చెప్పారు. ఈ ప్రకటన కృత్రిమ మేధ ఆధారిత ఉత్పాదకత పట్ల గూగుల్ నిబద్ధతను నొక్కిచెబుతుంది. కృత్రిమ మేధ మానవ నాయకత్వాన్ని భర్తీ చేయడానికి బదులుగా దాన్ని మెరుగుపరుస్తుందనే భావనను పిచాయ్ ప్రకటన బలపరుస్తుంది.

ఎగ్జిక్యూటివ్ స్థాయి నాయకత్వంలో కృత్రిమ మేధను వాడడం, శ్రామిక శక్తి అంతటా ఏఐను ఏకీకృతం చేసే గూగుల్ విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ ప్రకటన ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. పిచాయ్ తెలిపిన వివరాల ప్రకారం కార్యనిర్వాహక నిర్ణయాలను ఆటోమేట్ చేయడానికి బదులుగా ఏఐ వ్యూహాత్మక సలహాదారుగా పనిచేస్తుంది. పెద్ద మొత్తంలో డేటాను సేకరించడానికి, వర్క్ ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడానికి, సృజనాత్మక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అన్వేషించడానికి నాయకులకు ఏఐ సహాయపడుతుంది.

**వైబ్ కోడింగ్**

పిచాయ్ స్వయంగా రిప్లిట్, కర్సర్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోడింగ్ సాధనాలతో ప్రయోగాలు చేస్తున్నారు. వాటిని 'వైబ్ కోడింగ్' అని పిలుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణ ప్రాంప్ట్‌లతో కస్టమ్ వెబ్ పేజీలను సృష్టించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుంది. 2026 నాటికి గూగుల్ తన ఇంజినీరింగ్ టాలెంట్ పూల్‌ను విస్తరించడంలో ఏఐ కీలక భాగస్వామిగా పనిచేసే వ్యవస్థను ప్రోత్సహిస్తోంది.



# రూ.200 లోపే రీచార్జ్.. 2 నెలలుపైగా వ్యాలిడిటీ

దేశంలో ఇప్పుడు దాదాపు ప్రతి ఇంటికీ మొబైల్ కనెక్షన్ చేరింది. మనలో చాలా మందికి రెండు లేదా అంతకంటే ఎక్కువ మొబైల్ కనెక్షన్లు ఉంటాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలతో పాటు చాలా మందికి బీఎస్ఎన్ఎల్ నంబర్ కూడా ఉంటుంది. అయితే పెరిగిన రీచార్జ్ ధరల కారణంగా అన్నింటికీ రీచార్జ్ చేయించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచుకునే అద్భుతమైన ప్లాన్ బీఎస్ఎన్ఎల్‌లో ఉంది.ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ పోర్ట్‌ఫోలియోలో అనేక ప్లాన్లు ఉన్నాయి. కస్టమర్ల సౌలభ్యం కోసం కంపెనీ వివిధ ప్లాన్లను ప్రవేశపెట్టింది. వీటిలో ఓ చౌక ప్లాన్ ఉంది. ఇది తక్కువ ఖర్చుతో మీ నంబర్‌ను చాలా రోజులు యాక్టివ్‌గా ఉంచుకునేందుకు సహాయపడుతుంది. అదే రూ .197 ప్లాన్. ఇందులో పరిమిత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయి. నంబర్ యాక్టివ్‌గా ఉంటే చాలు అనుకునేవారికి సరిపోతుంది.

**రూ.197 ప్లాన్ ప్రయోజనాలు**

బీఎస్ఎన్ఎల్ రూ.197 ప్లాన్ వ్యాలిడిటీ 70 రోజుల వరకు ఉంది. అంటే, ఈ ప్లాన్ మీ కనెక్షన్‌ను 70 రోజులు యాక్టివ్‌గా ఉంచడమే కాకుండా ఇన్‌కమింగ్ సదుపాయం కూడా కొనసాగుతుంది. ఈ ప్లాన్ ఫీచర్ల విషయానికొస్తే, ఇది 15 రోజుల పాటు అపరిమిత కాలింగ్, రోమింగ్ అందిస్తుంది. దీనితో పాటు 15 రోజుల పాటు రోజూ 2 జీబీ అన్ లిమిటెడ్ డేటా లభిస్తుంది. దీనితో పాటు 15 రోజుల పాటు ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్‌లు కూడా లభిస్తాయి.

15 రోజుల తర్వాత లోకల్ కాలింగ్ కు నిమిషానికి రూ.1, ఎస్టీడీ కాలింగ్ కు నిమిషానికి రూ.1.3 ఖర్చవుతుంది. వీడియో కాలింగ్ కోసం లోకల్, నేషనల్‌కు నిమిషానికి రూ.2 చెల్లించాలి. ఇక ఎస్ఎంఎస్ విషయానికొస్తే లోకల్ ఎస్ఎంఎస్‌కు 80 పైసలు, నేషనల్ ఎస్ఎంఎస్‌కు రూ.1.20 పైసలు ఖర్చవుతుంది. డేటా విషయానికొస్తే, ఉచిత డేటా ముగిసిన తర్వాత, ఒక్కో ఎంబీకి 25 పైసలు చెల్లించాల్సి ఉంటుంది.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. బ్యాంక్ షేర్లదే హవా...

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. లండన్ లో యూఎస్ చైనా వాణిజ్య చర్చలకు ముందు సానుకూల ప్రపంచ సెంటిమెంట్, బలమైన యూఎస్ ఉద్యోగాల డేటా, యూఎస్‌ఇండియా వాణిజ్య చర్చల పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలతో పాటు ఆర్బీఐ బలమైన ద్రవ్య విధాన చర్యల మద్దతుతో భారతీయ ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు సానుకూలంగా చలించాయి.

ఇంట్రాడేలో 82,669 వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్ 256.22 పాయింట్లు (0.31 శాతం) పెరిగి 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 కూడా 100.15 పాయింట్లు లేదా 0.4 శాతం లాభపడి 25,103.20 వద్ద ముగిసింది. రంగాలవారీగా చూస్తే రియల్టీ మినహా మిగతా అన్ని రంగాలు లాభాల్లో ముగిశాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనార్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్స్, ఐటీ, ఎనర్జీ 1 శాతానికి పైగా పెరిగాయి.

సెన్సెక్స్‌లో కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, టీసీఎస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అదేసమయంలో ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి.

విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.13 శాతం, 1.57 శాతం లాభాలతో ముగిశాయి. మరోవైపు మార్కెట్లలో అస్థిరతను అంచనా వేసే ఫియర్ ఇండెక్స్ (ఇండియా వీఐఎక్స్) 0.43 శాతం పెరిగి 14.69 వద్ద స్థిరపడింది.






# పేమెంట్ లేకుండా ట్రైన్, ఫ్లైట్ టికెట్లు

**దేశంలో ఎక్కువమంది ప్రయాణించే రవాణా వ్యవస్థ రైల్వేలు. నిత్యం కోట్లాదిమంది రైళ్లలో వివిధ గమ్యస్థానాలకు ప్రయాణిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ రైలు సర్వీస్‌లతోపాటు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సైతం రైల్వే శాఖ అందిస్తోంది. ఇందులో భాగంగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్సీటీసీ) ప్రయాణికుల కోసం కొత్త డిజిటల్ పేమెంట్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. 'ఈపేలేటర్' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ స్కీమ్ ద్వారా ప్రయాణికులు రైలు, విమాన టికెట్లను బుక్ చేసుకుని తర్వాత ఎలాంటి వడ్డీ లేకుండా చెల్లించవచ్చు.**

ఈపేలేటర్ ఆప్షన్ వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లు, టూర్ ప్యాకేజీలను ఈ ఆప్షన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. అంతేకాక, తత్కాల్ టికెట్లను బుక్ చేయడానికి కూడా ఈ సేవను ఉపయోగించుకోవచ్చు. ప్రయాణికులు ఎలాంటి వడ్డీ లేకుండా 14 రోజుల్లో చెల్లించవచ్చని ఐఆర్‌సీటీసీ తెలిపింది.

**ఈపేలేటర్ సేవను పొందే ప్రక్రియ**

తక్షణ, చెల్లింపు రహిత బుకింగ్ ప్రయోజనాలను పొందే ప్రక్రియ సాధారణ బుకింగ్ మాదిరిగానే సులభంగా ఉంటుంది.

ఐఆర్‌సీటీసీ అందించే రైలు, విమానం లేదా టూర్ ప్యాకేజీలను ప్రయాణికులు ఎంచుకోవాల్సి ఉంటుంది.

పేమెంట్ పేజీలోకి వెళ్లిన తర్వాత ప్రయాణికులు 'ఈపేలేటర్' ఆప్షన్‌ను ఎంచుకుని బుకింగ్‌ను కన్ఫర్మ్ చేసుకోవచ్చు. కార్డు వివరాలు లేదా వాలెట్ బ్యాలెన్స్ అవసరం లేదు. **






# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది.

తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది.

మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి?

ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.




# కమల్ హాసన్ థగ్ లైఫ్..
## నాలుగు రోజుల్లో ఎంత వచ్చాయంటే!

కోలీవుడ్ స్టార్ కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం థగ్ లైఫ్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మణిరత్నం కమల్ హాసన్ కాంబోలో వచ్చిన ఈ సినిమా ఈనెల 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. భారీ అంచనాలతో రిలీజైన ఈ మూవీ తొలి రోజే మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. మొదటి రోజు కలెక్షన్ల పరంగా ఫర్వాలేదనిపించినా ఆ తర్వాత పెద్దగా ఆశించినస్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయింది. మూడు రోజుల్లో కేవలం రూ.30 కోట్ల లోపే నెట్ వసూళ్లు సాధించింది. ఇక వీకెండ్ చివరి రోజు ఆదివారం కలెక్షన్లతో కలిసి నాలుగు రోజుల్లో దేశవ్యాప్తంగా ఓవరాల్‌గా రూ.43 నికర వసూళ్లు రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే థగ్ లైఫ్ నాలుగు రోజుల్లో రూ.73 కోట్ల నెట్ వసూళ్ల మార్క్ చేరుకుంది. ఈ సంఖ్య అంతకుముందు కమల్ హాసన్ నటించిన ఇండియన్2 కంటే చాలా తక్కువగా నమోదైంది. గతేడాది విడుదలైన ఇండియన్2 నాలుగు రోజుల్లో రూ.113.55 కోట్ల నికర వసూళ్లు సాధించింది.

అయితే థగ్ లైఫ్ వసూళ్లు తగ్గడానికి కన్నడ భాష వివాదం కూడా ఓ కారణం. బెంగళూరు ఆడియో లాంఛ్ ఈవెంట్‌లో కమల్ హాసన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయన సినిమాను నిషేధించారు. కమల్ కామెంట్స్‌తో ఈ చిత్రం షెడ్యూల్ కర్ణాటకలో విడుదల కాలేదు. దీనివల్ల కూడా కలెక్షన్లపై ప్రభావం పడిందని చెప్పవచ్చు. కాగా.. ఈ చిత్రంలో శింబు, త్రిష కృష్ణన్, ఐశ్వర్య లక్ష్మి, అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాసర్, అలీ ఫజల్, రోహిత్ సరాఫ్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.



# ఎలా ఉండే త్రివిక్రమ్.. ఎలా అయిపోయాడు!

తెలుగులో టాప్ డైరెక్టర్స్ అనగానే గుర్తొచ్చే పేరు త్రివిక్రమ్. రైటర్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈయన.. టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో గుర్తుండిపోయే సినిమాలు ఎన్నో తీశారు. అలాంటి ఈయన పరిస్థితి ప్రస్తుతం అస్సలు బాగోలేదు. పేరుకే స్టార్ డైరెక్టర్ గానీ సరైన కాంబో సెట్ చేసుకోలేక పూర్తిగా కన్ఫ్యూజ్ అవుతున్నారు. దీంతో ఎలా ఉండే త్రివిక్రమ్ ఎలా అయిపోయారా అని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. ఇంతకీ అసలేం జరుగుతోంది?

త్రివిక్రమ్ పేరు చెప్పగానే కుటుంబ కథా చిత్రాలు, పంచ్‌లు, ప్రాస డైలాగ్స్ గుర్తొస్తాయి. కానీ అరవింద సమేత, అల వైకుంఠపురములో సినిమాల తర్వాత ఈయన.. దర్శకుడిగా పూర్తిగా గాడి తప్పారా అనిపిస్తుంది. ఎందుకంటే 'అల వైకుంఠపురములో' తర్వాత ఎన్టీఆర్‌తో ఓ మూవీ ప్లాన్ చేశారు. కానీ అది క్యాన్సిల్ అయిపోయింది. దీంతో మహేశ్ బాబుతో ప్రాజెక్ట్ సెట్ చేసుకున్నారు. తొలుత ఓ సబ్జెక్ట్‌తో సినిమా మొదలుపెట్టారు గానీ కొన్నిరోజులకే దాన్ని పక్కనబెట్టి మరో కథతో సినిమా తీసి రిలీజ్ చేశారు. అదే 'గుంటూరు కారం'. మహేశ్ అభిమానులకు ఈ మూవీ నచ్చింది గానీ మిగతా వాళ్లకు పెద్దగా కనెక్ట్ కాలేదు.

'గుంటూరు కారం' గతేడాది సంక్రాంతికి వచ్చింది. అప్పటి నుంచి త్రివిక్రమ్ ఖాళీగానే ఉంటున్నారు. మధ్యలో అల్లు అర్జున్‌తో ప్రాజెక్ట్ సెట్ అయింది. భారీ బడ్జెట్‌తో మైథలాజికల్ కథతో దీన్ని తీస్తున్నామని నిర్మాత నాగవంశీ కూడా పలుమార్లు చెప్పుకొచ్చారు. ఏమైందో ఏమో గానీ అల్లు అర్జున్.. దీన్ని పక్కనబెట్టి అట్లీతో సినిమా మొదలుపెట్టారు. ఫలితంగా త్రివిక్రమ్ పరిస్థితి మళ్లీ మొదటకొచ్చింది. ప్రస్తుతం ఖాళీగానే ఉన్నారు. రామ్ చరణ్, వెంకటేశ్‌తో సినిమాలు చేస్తారనే రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇవి చేసినా సరే టాలీవుడ్‌కే పరిమితమయ్యే మూవీస్ అవుతాయేమో?

త్రివిక్రమ్‌తో పాటు దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టిన రాజమౌళి, సుకుమార్ లాంటి చాలామంది డైరెక్టర్స్.. ప్రస్తుతం పాన్ ఇండియా రేసులో టాప్ స్పీడుతో దూసుకెళ్తున్నారు. త్రివిక్రమ్ మాత్రం ఇంకా ఏ హీరోతో మూవీ చేయాలా అని కన్ఫ్యూజ్ అవుతున్నారు. అటు దర్శకుడిగా ఎవరితో సినిమా చేయాలా అనే దగ్గర నుంచి బన్నీతో ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అనేది తెలియని పరిస్థితి. మరి ప్రస్తుత అడ్డంకులన్నీ దాటుకుని త్రివిక్రమ్ ఏం చేస్తారో చూడాలి?


# దుబాయ్‌లో సమంత చిల్.. ఆ ఫోటోలో ఉన్నది అతనేనా?

టాలీవుడ్ హీరోయిన్ సమంత ప్రస్తుతం దుబాయ్‌లో చిల్ అవుతోంది. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు హాజరైన ముద్దుగుమ్మ తన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఇవీ చూసిన నెటిజన్స్ మరోసారి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ ఫోటోల్లో మరో వ్యక్తి కనిపించడంతో మరోసారి చర్చకు దారితీసింది. షూటింగ్ చేస్తూ సమంత కనిపించగా.. అందులో ఉన్నది కచ్చితంగా డైరెక్టర్ రాజ్ నిడిమోరు అని కామెంట్స్ పెడుతున్నారు. సామ్ ఫోటోలను కూడా అతనే తీశాడని రాసుకొస్తున్నారు.

ఈ ఫోటోలు వైరల్ కావడంతో అబుదాబి సెలవులకు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి సమంత చిల్ అవుతున్నారని పలువురు నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. గత కొన్ని నెలలుగా సమంత, రాజ్ నిడిమోరు రిలేషన్‌పై రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. పలు సందర్భాల్లో వీరిద్దరు జంటగా కనిపించడంతో ఆ వార్తలు తెగ వైరలయ్యాయి. ఇటీవల రాజ్ భార్య భార్య శ్యామలి దే సైతం సమంతతో ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిని ఉద్దేశించి పోస్ట్ రాశారు. అయితే తమ రిలేషన్‌పై ఇప్పటి వరకు సమంత కానీ.. రాజ్ కానీ స్పందించలేదు.

ఇటీవల విడుదలైన సమంత నిర్మించిన శుభం సక్సెస్ మీట్‌లోనూ రాజ్ నిడిమోరు పాల్గొన్నారు. అంతకుముందు సమంత 'ది ఫ్యామిలీ మ్యాన్ 2','సిటాడెల్: హనీ బన్నీ'వెబ్ సిరీస్‌ల్లో రాజ్ నిడిమోరుతో కలిసి పనిచేశారు. ప్రస్తుతం వీరిద్దరు నెట్‌ఫ్లిక్స్ రానున్నా 'రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్‌డమ్' కోసం జతకట్టారు.






# సినిమా మాది.. రిలీజ్ డేట్ వాళ్ల చేతుల్లో: కుబేర నిర్మాత

కుబేర మూవీ నిర్మాత సునీల్ నారంగ్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమా విడుదలపై ఓటీటీల ఆధిపత్యం కొనసాగుతోందని అన్నారు. తాము నిర్మించిన మూవీ రిలీజ్ డేట్‌ను ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ నిర్దేశించే స్థాయికి చేరుకున్నాయని విమర్శించారు. మా సినిమాను జులైలో విడుదల చేయాలని రిక్వెస్ట్ చేస్తే.. ఓటీటీ సంస్థ ఒప్పుకోలేదని అన్నారు. సినిమా విడుదల ఆలస్యమైతే అంగీకరించిన మొత్తంలో రూ. 10 కోట్ల రూపాయలు కోత విధిస్తామని హెచ్చరించందని నిర్మాత సునీల్ వెల్లడించారు. ఓటీటీలే సినిమాల విడుదల తేదీలను నిర్ణయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు ఓటీటీలకు డిమాండ్ పెరిగిపోతోందని తెలిపారు. **'కుబేరా' నిర్మాత సునీల్ నారంగ్ మాట్లాడుతూ..** 'ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సినిమాల విడుదల తేదీని నిర్ణయిస్తున్నాయి. ఒకటి, రెండు వారాలు ఆలస్యమైతే వాళ్లు ఒప్పుకోవడం లేదు. నేను జూలైలో కుబేరా మూవీ రిలీజ్‌కు ఓటీటీ సంస్థను అభ్యర్థించా. కానీ మొదట అంగీకరించిన తేదీ జూన్ 20న విడుదల చేయాలని నన్ను కోరారు. ఆ డేట్‌లో రిలీజ్ చేయకపోతే అంగీకరించిన మొత్తంలో 10 కోట్లు తగ్గిస్తామని చెప్పారు.' అని వెల్లడించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పరిస్థితి గురించి మాట్లాడుతూ.. 'కొన్ని సంఘటనల కారణంగా పరిశ్రమ దెబ్బతింది. మేము సినిమా సర్వీస్ ప్రొవైడర్ అయిన క్యూబ్‌పై పూర్తిగా ఆధారపడి ఉన్నాం. శాటిలైట్ లేకుండా సినిమాను విడుదల చేయడం సాధ్యం కాదు. ఇక బుక్‌మైషో ఒక గంట పాటు ఇంటర్నెట్ ఆపేస్తే కలెక్షన్లు సున్నాకి పడిపోతాయి. అలా మేము వాటన్నిటిపైనే కాకుండా ఇప్పుడు ఓటీటీలపై ఆధారపడాల్సి వస్తోంది' అన్నారు. గతంలో శాటిలైట్, థియేటర్లను దృష్టిలో ఉంచుకుని సినిమాలు తీసేవాళ్లమని సునీల్ నారంగ్ తెలిపారు. అయితే ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను బట్టి మేము సినిమాలు తీస్తున్నామని వెల్లడించారు. మెల్లమెల్లగా వాళ్లే ఇప్పుడు పరిశ్రమకు కింగ్‌గా మారుతున్నారని.. సినిమా ఆడినా.. ఆడకపోయినా ఈ ముగ్గురూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కాగా.. కుబేర మూవీలో కోలీవుడ్ హీరో ధనుశ్, నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రంజూన్ 20న విడుదల కానుంది.



# పిచ్ మీద దృష్టి పెట్టాలి.. స్పీడ్ మీద కాదు: భరత్ అరుణ్

**ఇంగ్లండ్ టూర్ నేపథ్యంలో భారత బౌలింగ్ లైనప్‌పై టీమ్ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ విశ్వాసం వ్యక్తం చేశాడు.**

టీమ్ ఇండియా , ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో భారత బౌలింగ్ లైనప్‌పై టీమ్ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ నమ్మకంతో ఉన్నాడు. వారు చక్కటి స్వింగ్‌ను అందుకుంటారని బౌలర్లపై విశ్వాసం వ్యక్తం చేశాడు. 'భారత నూతన బౌలింగ్ దళం ఇంగ్లండ్‌లో త్వరగానే తమ రిథమ్ అందుకుంటారు. అక్కడి పరిస్థితులకు త్వరగానే తమను తాము సర్దుబాటు చేసుకుంటారు. చిన్న చిన్న అడ్జస్ట్‌మెంట్లే ఒక బౌలర్‌కు ఎంతో కీలకం. పిచ్ మీద దృష్టి పెట్టాలి. స్పీడ్ మీద కాదు. భారత యువ బౌలింగ్ దళానికి ప్రతిభ ఉంది. గెలవాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాస్త ఓపికగా ఆడితే వారు కచ్చితంగా ఇంగ్లండ్‌ను ఆశ్చర్యానికి గురి చేయగలరు' అని భరత్ అరుణ్ ఓ క్రీడా ఛానల్‌తో అన్నాడు. 'ఇంగ్లండ్ పర్యటన ఎప్పటికీ ఓ సవాలే. కానీ మన భారత బౌలింగ్ దళంలో నిలకడ ఉంది. వాళ్లు కచ్చితంగా పరిస్థితులకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకుంటారు' అని టీమ్ఇండియా మాజీ బౌలర్ అశిష్ నెహ్రా కూడా ఆశాభావం వ్యక్తం చేశాడు.

ప్రస్తుత భారత టెస్ట్ జట్టులో ఫాస్ట్ బౌలర్లలో బుమ్రా , సిరాజ్, ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు, స్పిన్ బౌలర్లలో రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్‌కు మాత్రమే ఇంతకు ముందు ఇంగ్లండ్‌లో అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. కానీ వీరిలో బుమ్రా వర్క్‌లోడ్ కారణంగా సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్‌లు గతంలో ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడారు. నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌కు మాత్రం ఇంగ్లండ్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం లేదు. ఇదే వారికి మొదటి సిరీస్.

# ఇంగ్లండ్‌తో సిరీస్.. భారత్ తుది జట్టుపై పాఠకుల ఓటు ఎవరి కంటే?



ఇంగ్లండ్, భారత్ మధ్య త్వరలో ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. జూన్ 20న తొలి మ్యాచ్ లీడ్స్‌లో మొదలవుతుంది. ఇప్పటికే 18 మంది ఆటగాళ్లతో భారత జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించగా.. ప్లేయర్లు ఇంగ్లండ్ చేరుకుని ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. టీమ్ఇండియా ఫైనల్ XIలో ఎవరుంటే బాగుంటుందనే అంశంపై పోల్ నిర్వహించగా పాఠకుల నుంచి మంచి ఆదరణ వచ్చింది. ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడ్డాయనే వివరాలు ఇవీ...

**1) కేఎల్ రాహుల్ (98.1 శాతం)**
**2) శుభ్‌మన్ గిల్ (97.5 శాతం)**
**3) జస్‌ప్రీత్ బుమ్రా (96.7 శాతం)**
**4) యశస్వి జైస్వాల్ (95.2 శాతం)**
**5) రవీంద్ర జడేజా (88.4 శాతం)**
**6) రిషభ్ పంత్ (83.1 శాతం)**
**7) కరుణ్ నాయర్ (83 శాతం)**
**8) మహ్మద్ సిరాజ్ (74.3 శాతం)**
**9) సాయి సుదర్శన్ (73.5 శాతం)**
**10) నితీశ్ రెడ్డి (61.2 శాతం)**
**11) ప్రసిద్ధ్ కృష్ణ (50.2 శాతం)**

**మిగిలిన వారికి ఎంత శాతం ఓట్లు వచ్చాయంటే?**

**12) అర్ష్‌దీప్ సింగ్ (49.6 శాతం)**
**13) కుల్‌దీప్ యాదవ్ (43 శాతం)**
**14) శార్దూల్ ఠాకూర్ (37.3 శాతం)**
**15) వాషింగ్టన్ సుందర్ (36.4 శాతం)**
**16) ధ్రువ్ జురెల్ (16.9 శాతం)**
**17) అభిమన్యు ఈశ్వరన్ (8.3 శాతం)**
**18) ఆకాశ్ దీప్ (7.2 శాతం)**

# అదరగొట్టిన తనుష్, అన్షుల్.. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికార టెస్టు డ్రా

**ఇంగ్లండ్ లయన్స్, భారత్-ఎ మధ్య రెండో అనధికార టెస్టు డ్రాగా ముగిసింది.**

**నార్తాంప్టన్:** ఇంగ్లండ్ లయన్స్, భారత్‌ఎ మధ్య రెండో అనధికార టెస్టు డ్రాగా ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ఎ 417/7 వద్ద డిక్లేర్ చేసింది. లయన్స్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలిపి భారత్‌ఎ 439 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఇంగ్లండ్ లయన్స్ 11 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 32 పరుగులు చేసింది. అన్షుల్ కాంబోజ్ 2, తుషార్ దేశ్‌పాండే ఒక వికెట్ పడగొట్టారు. ఇవాళే చివరి రోజు, మ్యాచ్‌లో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరుజట్లు డ్రాకు అంగీకరించాయి.

**రాణించిన బౌలింగ్ ఆల్‌రౌండర్లు**

అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. 163/4 స్కోరుతో సోమవారం ఆటను ప్రారంభించింది. జట్టు స్కోరు 206 పరుగుల వద్ద ధ్రువ్ జురెల్ (28; 51 బంతుల్లో)ని ఎడ్వార్డ్ జాక్ వెనక్కి పంపగా.. నితీశ్ రెడ్డి (42; 78 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), శార్దూల్ ఠాకూర్ (34; 47 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు)లను జార్జ్ హిల్ స్వల్ప వ్యవధిలో వెనక్కి పంపారు. ఎనిమిదో స్థానంలో వచ్చిన బౌలింగ్ ఆల్‌రౌండర్ తనుష్ కొటియన్ (90*; 108 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), తొమ్మిదో స్థానంలో వచ్చిన మరో బౌలింగ్ ఆల్‌రౌండర్ అన్షుల్ కాంబోజ్ (51*; 86 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఆటతో అలరించారు. ఈ జోడీ అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తనుష్, అన్షుల్ ధాటిగా ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. తొలి ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (116) శతకం చేయడంతో భారత్‌ఎ 348 పరుగులు చేసి ఆలౌటైంది. అనంతరం ఇంగ్లండ్ లయన్స్ 327 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్‌ఎకు తొలి ఇన్నింగ్స్‌లో 21 పరుగుల ఆధిక్యం లభించింది.





# నిప్పులు చెరిగే బంతులు.. బ్యాటర్లకు చుక్కలు : ట్రైనింగ్ సెషన్‌లో బుమ్రా!

టీమ్ ఇండియా ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసి, బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. భారత జట్టు జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్ ఆడనుంది. హెడింగ్లీ వేదికగా మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా ఇప్పటికే ఇంగ్లండ్ చేరుకుంది. బెకెన్‌హామ్‌లో తన ప్రాక్టీస్ సెషన్‌ను కూడా మొదలుపెట్టింది. భారత జట్టు అమ్ములపొదిలోని అద్భుత అస్త్రమైన జస్ప్రీత్ బుమ్రా ఈ ప్రాక్టీస్ సెషన్‌లో దుమ్ము రేపాడు. నిప్పులు చెరిగే బంతులు సంధిస్తూ బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు. వారు క్రీజ్‌లో స్వేచ్ఛగా కదలకుండా బంతులేశాడు. ఇంగ్లండ్‌తో టెస్టు మ్యాచ్‌ల నేపథ్యంలో బుమ్రా ఫామ్ కొనసాగించడం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. అయితే ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ కారణంగా ఈ 'పేసు' గుర్రం పూర్తి సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. అతడు ఏ మ్యాచుల్లో ఆడతాడు అనే విషయంలో స్పష్టత రావాల్సిఉంది. దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. వరుస మ్యాచుల్లో మాత్రం బుమ్రాను ఆడించరనే విషయాన్ని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఇంతకుముందే ధ్రువీకరించాడు! బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా జనవరిలో సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా బుమ్రా వెన్ను నొప్పితో బాధపడ్డాడు. అప్పటినుంచి ఈ బౌలర్‌పై వర్క్‌లోడ్ తగ్గించాలని ఫిజియోలు టీమ్ యాజమాన్యానికి సూచిస్తున్నారు.

# అహో అల్కరాస్



**మేటి ఆటగాళ్ల పోరులో అల్కరాస్‌దే పైచేయి. అద్భుతమే చేశాడు ఈ డిఫెండింగ్ ఛాంపియన్. ప్రతికూల పరిస్థితుల్లో అసాధారణ పోరాటపటిమను ప్రదర్శిస్తూ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను మరోసారి చేజిక్కించుకున్నాడు.**
**మేటి ఆటగాళ్ల పోరులో అల్కరాస్‌దే పైచేయి. అద్భుతమే చేశాడు ఈ డిఫెండింగ్ ఛాంపియన్. ప్రతికూల పరిస్థితుల్లో అసాధారణ పోరాటపటిమను ప్రదర్శిస్తూ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను మరోసారి చేజిక్కించుకున్నాడు.** **హోరాహోరీ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ సినర్‌ను అల్కరాస్ మట్టికరిపించాడు. పాపం.. సినర్! మూడు మ్యాచ్ పాయింట్లపై నిలిచి మరీ భంగపడ్డాడు. తన ఓటమి ఖాయమని అంతా భావించిన వేళ.. అల్కరాస్ పుంజుకున్న తీరు అపూర్వం.**

అద్భుతమైన ఆటతో కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్) ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. ఆదివారం రసవత్తరంగా సాగిన ఫైనల్లో అతడు 46, 67 (47), 64, 76 (73), 76 (102)తో టాప్ సీడ్ యానిక్ సినర్ (ఇటలీ)పై చిరస్మరణీయ విజయం సాధించాడు. తొలి రెండు సెట్లు కోల్పోయాక, నాలుగో సెట్లో 35 (040)తో నిలిచాక ఇక ఓటమి తప్పదనే స్థితిలో నిలిచాక అల్కరాస్ పుంజుకున్న తీరు స్ఫూర్తిదాయకం. 5 గంటల 29 నిమిషాల పాటు సాగిన ఈ ఫైనల్.. రొలాండ్ గారోస్ చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన ఫైనల్‌గా రికార్డులకెక్కింది. కెరీర్‌లో అల్కరాస్‌కు ఇది అయిదో గ్రాండ్‌స్లామ్ టైటిల్. అతడికిది రెండో ఫ్రెంచ్ ఓపెన్ ట్రోఫీ.

సినర్ జోరు: ఇద్దరూ గట్టిగా పోరాడడంతో తొలి సెట్ హోరాహోరీగా సాగింది. మూడో గేమ్‌లో బ్రేక్ సాధించేందుకు అల్కరాస్‌కు చక్కని అవకాశం చిక్కింది. కానీ 1540తో వెనుకబడ్డా.. సినర్ బలంగా పుంజుకుని సర్వీసును నిలబెట్టుకున్నాడు. కానీ అల్కరాస్ అయిదో గేమ్‌లో బ్రేక్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. అయితే అతడి ఆనందాన్ని సినర్ ఎంతో సేపు నిలునివ్వలేదు. తర్వాతి గేమ్‌లోనే బ్రేక్ సాధించి స్కోరు సమం చేశాడు. ప్రతి పాయింట్ కోసం ఇద్దరూ హోరాహోరీగా తలపడుతుండడంతో మ్యాచ్ రసవత్తరంగా సాగింది. ఇద్దరూ 44తో సమంగా నిలిచారు. తొమ్మిదో గేమ్‌లో అలవోకగా సర్వీసు నిలబెట్టుకున్న సినర్ 54తో నిలిచాడు. కీలకమైన తొమ్మిదో గేమ్‌లో అల్కరాస్ తడబడ్డాడు. అతడి సర్వీసును బ్రేక్ చేసిన సినర్ సెట్‌ను చేజిక్కించుకున్నాడు. అంతకు కొద్దిసేపు ముందు కుడికంట్లో ఏదో సమస్య తలెత్తడం అల్కరాస్ లయను దెబ్బతీనట్లుగా కనిపించింది. రెండో సెట్లోనూ సినర్ పైచేయిని కొనసాగించాడు. రెండో గేమ్‌లోనే బ్రేక్ సాధించిన అతడు.. తర్వాత సర్వీసు నిలబెట్టుకుని 30తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆ తర్వాత 53తో నిలిచాడు. కానీ కీలక సమయంలో అల్కరాస్ పుంజుకున్నాడు. సెట్ కోసం సినర్ సర్వ్ చేయగా.. అల్కరాస్ బ్రేక్ చేశాడు. ఆ తర్వాత సర్వీసు నిలబెట్టుకుని 55తో సమంగా నిలిచాడు. క్రమంగా సెట్ టైబ్రేక్‌కు దారితీసింది. అక్కడ పైచేయి సాధించిన సినర్.. రెండో సెట్‌ను కూడా కైవసం చేసుకున్నాడు. అయితే వరుస సెట్లలో మ్యాచ్‌ను కోల్పోయే ప్రమాదంలో పడ్డ అల్కరాస్ మ్యాచ్‌లో అద్భుతంగా పుంజుకున్నాడు. మూడో సెట్ కూడా ఆటగాళ్ల పరస్పర బ్రేకులతో ఆసక్తికరంగా సాగింది. కానీ పూర్తి భిన్నంగా కనిపించిన అల్కరాస్.. ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. తొలి గేమ్‌లోనే సర్వీసు చేజార్చుకున్నా కోలుకున్న అతడు.. రెండు, నాలుగో గేముల్లో బ్రేకులతో 41తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. అల్కరాస్ అలవోకగానే సెట్ సొంతం చేసుకుంటాడని భావించారంతా. కానీ సెట్ కోసం సర్వ్ చేస్తూ 9వ గేమ్‌లో సర్వీసు కోల్పోయాడు. కానీ తర్వాతి గేమ్‌లోనే బ్రేక్ సాధించిన అల్కరాస్.. సెట్‌ను గెలుచుకుని, మ్యాచ్‌లో ఆశలను సజీవంగా ఉంచుకున్నాడు.

**ఓటమి అంచుల్లో నుంచి..:** మూడో సెట్ వైఫల్యం నుంచి కోలుకున్న సినర్.. నాలుగో సెట్లో దూసుకుపోయాడు. ఆటగాళ్లిద్దరూ నువ్వా నేనా అన్నట్లు తలపడడంతో ఏడో గేమ్ వరకు సెట్ ఎలాంటి బ్రేక్ లేకుండా సాగింది. కానీ ఏడో గేమ్‌లో బ్రేక్ సాధించిన సినర్, ఆ వెంటనే సర్వీసు నిలబెట్టుకుని పట్టుబిగించాడు. ఆపై 9వ గేమ్‌లో అల్కరాస్ సర్వీసు చేస్తుండగా సినర్ 400తో నిలిచాడు. ఇక ఒక్క పాయింటు సాధిస్తే ఖాతాలో టైటిల్. కానీ కథ అక్కడే అనూహ్యంగా మలుపు తిరిగింది. అల్కరాస్ అద్భుతమే చేశాడు. గొప్ప పోరాటంతో మూడు ఛాంపియన్‌షిప్ పాయింట్లను కాచుకున్న అతడు.. ఆ వెంటనే సినర్ సర్వీసును బ్రేక్ చేసి స్కోరును 55తో సమం చేశాడు. సెట్ చివరికి టైబ్రేక్‌కు దారితీసింది. అక్కడ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన అల్కరాస్.. సెట్ గెలిచి, మ్యాచ్‌ను నిర్ణయాత్మక సెట్‌కు తీసుకెళ్లాడు. ఆఖరి సెట్ కూడా నువ్వానేనా అన్నట్లు సాగింది. ఇద్దరూ 66తో నిలవడంతో ఆట సూపర్ టై బ్రేక్‌కు దారితీసింది. ఒత్తిడిని తట్టుకుంటూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి అల్కరాస్.. టైబ్రేక్‌లో 102తో నెగ్గి, విజేతగా నిలిచాడు.

**లేటు వయసులో..:** వెటరన్ ఆటగాళ్లు మార్సెల్ గ్రానోలర్స్ (స్పెయిన్), హొరాసియో జెబలోస్ (అర్జెంటీనా) లేటు వయసులో అదరగొట్టారు. అదిరే ఆటతో ఈ జోడీ ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. 39 ఏళ్ల గ్రానోలర్స్, 40 ఏళ్ల జెబలోస్ జంటగా నాలుగో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడారు. కానీ ఫ్రెంచ్ టైటిల్ నెగ్గడం మాత్రం ఇదే తొలిసారి. ఫైనల్లో ఈ జోడీ 60, 67 (5), 75తో బ్రిటన్‌కు చెందిన జో సలిస్‌బరీ, నీల్ స్కుప్‌స్కీ జంటపై విజయం సాధించింది. మహిళల డబుల్స్‌లో సారా ఎరాని, జాస్మిన్ పావోలిని ద్వయం టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్లో ఈ రెండో సీడ్ ఇటలీ జోడీ 64, 26, 61తో అనా దనిలినా (కజకిస్థాన్), అలెగ్జాండ్రా క్రునిచ్ (సెర్బియా) జంటను ఓడించింది.

అల్కరాస్‌సినర్ మధ్య మ్యాచ్ ఫ్రెంచ్ ఓపెన్ చరిత్రలో సుదీర్ఘంగా సాగిన (5 గంటల 29 నిమిషాలు) సింగిల్స్ ఫైనల్‌గా నిలిచింది. 1982లో మాట్స్ విలాండర్‌విలాస్ (4 గంటల 42 నిమిషాలు) నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది.

నాదల్, గుస్తావో కుయెర్టన్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌ను నిలబెట్టుకున్న ఘనత అల్కరాస్‌దే.



# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ

**ఆర్సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది.**

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవం వేళ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట పెను విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో ఆర్సీబీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నేపథ్యంలోనే ఆర్సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ఆ కేసును కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేసింది. తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆర్సీబీ, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తరఫు న్యాయవాది వాదించారు. తమపై నమోదైన కేసును రద్దు చేయాలని కోర్టును కోరారు. మరోవైపు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా తమపై నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. కాగా.. ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనలో పెను ప్రమాదం జరిగింది.

ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదైంది. తాజాగా తమపై ఉన్న కేసును రద్దు చేయాలని కోరుతూ ఆర్సీబీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఆర్సీబీ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ పిటిషన్లపై విచారణ జరిపేందుకు న్యాయస్థానం అంగీకరించింది. జూన్ 10న విచారిస్తామని తెలిపింది.

# 34 బంతుల్లో 75 పరుగులు చేసిన పృథ్వీ షా



**టీ20 ముంబయి లీగ్ 2025లో భాగంగా నార్త్ ముంబయి పాంథర్స్ సారథిగా బరిలోకి దిగిన పృథ్వీషా బ్యాటింగ్‌లో రాణించాడు.**

F టీ20 ముంబయి లీగ్ 2025లో భాగంగా నార్త్ ముంబయి పాంథర్స్ తరఫున బరిలోకి దిగిన పృథ్వీషా బ్యాటింగ్‌లో రాణించాడు. కేవలం 34 బంతుల్లో 75 పరుగులు సాధించాడు. తన అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో.. సూర్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ట్రయంఫ్ నైట్స్ మంబయి నార్త్ ఈస్ట్‌పై తమ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. హర్షల్ జాదవ్ (46) నుంచి పృథ్వీ షాకు మద్దతు లభించింది. దీంతో వీరి టీమ్ 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టుకు నిర్దేశించింది. ఛేదనలో ట్రయంఫ్ నైట్స్ ముంబయి నార్త్ ఈస్ట్ చేతులెత్తేసింది. 19.5 ఓవర్లలో 169 పరుగులకే ఆలౌటైంది.

సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్‌లో పెద్దగా రాణించలేదు. 16 బంతుల్లో 29 పరుగులు మాత్రమే చేశాడు. ఓపెనర్ సిద్ధాంత్ ఆధాత్రావ్ 45 బంతుల్లో 76 పరుగులు చేశాడు. పరీక్షిత్ వల్సంగ్కర్ 15 బంతుల్లో 20, శిఖర్ ఠాకూర్ 13 బంతుల్లో 11 పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో ట్రయంఫ్ నైట్స్ ముంబయి నార్త్ ఈస్ట్‌పై పృథ్వీషా సారథ్యం వహిస్తున్న నార్త్ ముంబయి పాంథర్స్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది.

టీ20 ముంబయి లీగ్ 2025కు సంబంధించి జూన్ 10న వాంఖడే స్టేడియంలో సెమీఫైనల్స్ జరగనున్నాయి. అదే వేదికగా జూన్ 12న ఫైనల్స్ నిర్వహించనున్నారు.